PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA- Regd. No. H/HD 231 - Licenced to post Without prepayment - హైదరాబాదు - గురువారం - 22-11-1984 - సంపుటం 71 - సంచిక : 228 - పుటలు: 8 - వెల : 70 పైసలు ★ HYDERABAD EDITION

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజాసినీవార్తలతో వెలువడుచున్నది.
తప్పక చదవండి

స్వాస్ మింట్స్
అమృతాంజన్ లిమిటెడ్
వారి మరొక గొప్ప తయారీ

400 స్థానాల విషయంలో ప్రతిపక్షాలమధ్య అంగీకారం

న్యూఢిల్లీ, నవంబర్ 21

లోక్‌సభ ఎన్నికల్లో 400 స్థానాలకు ఉమ్మడి అభ్యర్థుల విషయంలో ప్రతిపక్షాల మధ్య అంగీకారం కుదిరిందని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఉపేంద్ర ఇక్కడి విలేకరులకు చెప్పారు.

ముఖ్యమంత్రి బహిరంగ సభలో వున్న వివిధ ప్రతిపక్షాలను శ్రీ ఎన్. టి. రామారావు ఆహ్వానించారు. ఆయన తరం శ్రీ రామారావు హైదరాబాద్ వెళ్ళిపోగా శ్రీ ఉపేంద్ర సమైక్యత యత్నాన్ని కొనసాగించారు.

హిందీ మాట్లాడని రాష్ట్రాలకు సంబంధించి ప్రస్తుతం ఈ అంగీకారం కుదిరింది. హిందీ-షా ల్లో వున్న 115 స్థానాల విషయంలో ఎన్నికలు పోటీచేయడం శ్రీ ఉపేంద్ర చెప్పారు. ఒకటి రెండురోజుల్లో ఇది జరగగలదన్నారు.

డి.ఎం.కె.పి ఉదారంగా ఇతర పార్టీలకు సర్దుబాటుకు ఒప్పుకోవడమే అని ఆయన చెప్పారు. ఉత్తర ప్రదేశ్, బీహార్ తదితర రాష్ట్రాల విషయంలో పురోగతి వుందన్నారు.

ప్రస్తుత లోక్‌సభ సభ్యులకు, 1980 ఎన్నికలలోను అరువారి ఉన్న ఎన్నికలను ఓడిపోయిన వారికి ప్రాధాన్యత ఇస్తూ సూత్రం పై సీట్ల సర్దుబాటుకు కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల ప్రతినిధులు నేడు అంగీకరించారు.

సీట్ల సర్దుబాటుకు సంబంధించిన విషయాలను చూడాలంటే కుదిరితే ఆదివారం నాటి సమావేశంలో పాల్గొనమని ఆహ్వానించిన పార్టీలు, రాష్ట్రాలకు ఇంకా అందని ఎన్నికల ప్రతినిధులు నేటి సమావేశానికి రావలసిందిగా శ్రీ మాలవీయ, శ్రీ కర్పూరీ ఠాకూర్ హామీపరిచారు.

మహారాష్ట్రలో కాంగ్రెస్ (ఎస్). కర్ణాటక గుజరాత్‌లలో జనతా పార్టీ తమిళనాడులో డి.ఎం.కె, జమ్మూ-కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్సు సీట్ల సర్దుబాటును నిర్ణయిస్తాయని శ్రీ మాలవీయ చెప్పారు.

ఎక్కువ బలమున్న పార్టీగా ఉత్తర ప్రదేశ్‌లో 85 లోక్‌సభ సీట్లలో 70 సీట్లకు తాము పోటీ చేస్తానని డి. ఎం. కె.పి. వాదించింది. అయితే ఈ వాదాన్ని యితర ప్రతిపక్షాలు ప్రతిఘటించాయి.

ఉత్తర ప్రదేశ్‌లో తాను పెద్దగా రాయితీ యివ్వాలి కే అది కొన్ని సూత్రాలపై జరగాలని, ఆ సూత్రాలను యితర రాష్ట్రాలలో బలాబలాలతో ప్రతిపక్షాలు కూడా అంగీకరించాలని డి.ఎం.కె.పి. చెప్పి వచ్చింది.

జనతా తరపున శ్రీ జార్జి ఫెర్నాండెజు జనతాదళ్ తరపున శ్రీ శరద్ యాదవ్ నేటి సమావేశంలో పాల్గొన్నారు.

జనతా అభ్యర్థులు

ఇ కాంగ్రెస్ ప్రతిపక్షాల సమైక్యత కోసం కొత్త ప్రయత్నాలు సాగుతూండగానే ఎదురు రాష్ట్రాల్లోనూ, చండీగఢ్‌లోనూ పోటీచేసే 12 మంది అభ్యర్థుల పేర్లను జనతా పార్టీ ప్రకటించేసింది.

పార్టీ అధ్యక్షులలో జార్జ్ ఫెర్నాండెజు (బీహార్-ముజఫర్ పూర్) పి. మధు దండావతే (మహారాష్ట్ర-రాజాపూర్) శ్రీమతి ప్రమీల దండావతే మోహన్ ధారియా (పూనే) బిజూపట్నాయక్ రాబీ రే, రామచంద్రదిత్ (ఒరిస్సా) వున్నారు.

విజయావకాశాలున్న చోట్లనే అభ్యర్థులను ప్రకటించడం జరిగిందని, ఇతర స్థానాల్లో ఇతర పార్టీలతో సర్దుబాట్లు చేసుకోవచ్చని పార్టీ ప్రధాన కార్యదర్శి డా. జార్జ్ ఫర్నాండెజ్ చెప్పారు. ఉత్తర ప్రదేశ్‌లో కొందరు అభ్యర్థుల ఉపసంహరణ చేస్తామన్నారు.

ఈరోజు విడుదలైన జనతా ఇతర పార్టీలకు అమోదయోగ్యం కాకపోవచ్చు.

మధ్యప్రదేశ్‌లో జనతాపార్టీకి 45 లోక్‌సభ స్థానాలకు పి.జె.పి. ఇష్టపడటలేదు కానీ జ. పా. స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

మహారాష్ట్రలో ఇప్పుడు జనతా సభ్యుడు శ్రీ రతన్ సింగు రాజ్ దక్షిణ బొంబాయి స్థానాన్ని వదులు కోవాలని పి. జె. పి. పట్టుపడుతోంది. అలాగే పూనాకి మోహన్ ధారియాను పోటీచేయించడం డి. ఎం. కె. పి. కి ఆమోదయోగ్యం లేదు.

బీహార్‌లో డి. ఎం. కె. పి. 82 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. జనతా ఇప్పటికి 18 స్థానాలకు ప్రకటించడంతో ఇరు పార్టీలకు నలుగురే మిగలుతాయి.

పశ్చిమ బెంగాల్ బామపక్ష ప్రజాతంత్ర స్థానాలకు పోటీ చేయాలని కర్ణాటకలో జనతా పార్టీ 3 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

రెండవ రోజు కూడా హోటళ్లు బంద్

హైదరాబాదు, నవంబరు 21.

జంటనగరాలలో నేడు రెండవ రోజు కూడా హోటళ్ళ బంద్ జరిగింది.

ఖరీదైన కార్యక్రమాన్ని రూపొందించేందుకు హోటల్ యజమానుల కార్యనిర్వహణ సంఘం ఏర్పాటు చేయబడింది.

ఏడురకాల తినుబండారాల ధరలను పునర్నిర్ణయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందుకు నిరసనగా జంటనగరాల హోటళ్ళ బంద్ జరుగుతోంది.

నిన్నటి సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రభుత్వం రేట్లు నిర్ణయించిన కాఫీ, టీలతో సహా ఏడురకాల పదార్థాలను తయారుచేయకుండా ఇతర పదార్థాలను తయారుచేసి విజిటేరియన్ హోటళ్ళను ఈ ఉపాయం తెలిపారు.

అయితే నగర మాంసాహార హోటళ్ళ సంఘం ప్రతి దుల్ ఇందుకు నిరసన ప్రకటించి రకమైన వంటకాలను తయారు చేసే హోటళ్ళను మూసివేయబోవడం, అక్కడక్కడ కొన్ని హోటళ్ళు మాత్రం ప్రభుత్వం ప్రకటించిన ధరలకే పదార్థాలను విక్రయించాయి. రెండురోజులుగా హోటళ్ళు మూసి ఉండడం వల్ల నగరానికి వచ్చిపోయేవారు, ప్రయాణికులు ప్రయాణాలు సంస్థల ఉద్యోగులు భోజనం, టీ, కాఫీ టిఫిన్‌లు దొరకక ఇబ్బందులుపడుతున్నారు.

విశాఖపట్టణంలో హోటళ్ళ ప్రభుత్వం ధరలు నిర్ణయించిన పదార్థాలను తయారు చేయడం లేదని తమకు సమాచారం అందిందని మిగతా జిల్లాలనుంచి ఇంకా సమాచారం అందవలసి ఉందని రాష్ట్ర హోటళ్ళ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామలింగరాజు తెలిపారు.

ఈరోజుకూడా

ప్రభుత్వం హోటళ్ళలో కాఫీ టీలు కొన్నితినుబండారాలకు గరిష్ట ధరలను నిర్ణయించినందుకు నిరసనగా గురువారం కూడా జంటనగరాల్లోని మాంసాహార హోటళ్ళు, ఇరానీ హోటళ్ళు మూసివేస్తారు. మామూలు హోటళ్ళుకూడా కొని మూతపడవచ్చు.

మంగళవారంరాత్రి పొద్దుపోయేవరకూ జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు హైదరాబాద్ హోటల్ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. రామలింగరాజు చెప్పారు.

రేపు ముఖ్యమంత్రిని కలుసుకున్న మీదట రాత్రి సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తామని ఆయన తెలియజేశారు.

సంచార కాంటీన్లు

హోటళ్ళ బంద్ కారణంగా జంటనగరాల్లో 10 సంచార కాంటీన్లు ఏర్పాటు చేసింది. నాంపల్లి స్టేషన్, అబిడ్స్, చార్మినార్ మాటు కాంతి భవన్, కోఠి ఉస్మానియా వైద్యశాలల, నారాయణ గూడా తాజామహల్, అమీర్‌పేట బాస్తా రాజీ గండి, కింగ్స్‌వే, అసందభవన్ ఎదుట సికింద్రాబాద్ క్లాక్‌టవర్ వద్ద ఈ కాంటీన్లు రేపుకూడా కొనసాగుతాయి

అనేకబోట్ల హోటళ్ళను ప్రభుత్వ తెరుస్తున్నట్లు, ప్రభుత్వ ఉత్తరువు పాటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. పౌరసరఫరాల కమీషనర్ తెలియజేశారు.

వీలైనంత త్వరలో తుపాను నష్టంపై కేంద్ర బృందం నివేదిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 21:

రాష్ట్రంలో తుపానువల్ల నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో తీవ్రనష్టం సంభవించిన ప్రాంతాలను కేంద్ర బృందం పరిశీలించి వీలైనంత త్వరలో తమ నివేదిక అందజేస్తామని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. శివశంకర్ తెలిపారు.

తుపానువల్ల జరిగిన నష్టం గురించి రాష్ట్ర అధికారులను అడ్డగించిన విలేకరులకు శ్రీ శివశంకర్ చెప్పారు.

శ్రీ సర్దార్‌తోపాటు మరో నలుగురు కేంద్ర అధికారులతో కూడిన బృందం రెండురోజులపాటు నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో తుపాను ప్రాంతాలలో పర్యటించి నేరిక్కడకు వచ్చిన అనంతరం ముఖ్యమంత్రితోనూ రాష్ట్ర అధికారులతోనూ చర్చలు జరిపారు. కేంద్ర బృందంలో శ్రీ ఎస్.కె.వేలు, శ్రీ పి. సుబ్రహ్మణ్యం శ్రీ కె.జి. కృష్ణమూర్తి, శ్రీ ఎం.డి. నాగ్పాల్ ప్రభృతులు ఉన్నారు.

విలేకరుల గోష్ఠిలో పాల్గొన్న రాష్ట్ర సహాయక చర్యల కమీషనర్ శ్రీ ఎస్. వి. గిరి ఒక ప్రశ్నకు బదులిస్తూ జరిగిన నష్టాన్ని మరుసు 200 కోట్లు రూపాయలుగా అంచనా వేశామని తెలిపారు

గత రెండు రోజులలోనూ విమానం లేదా హెలికాప్టర్ ద్వారా ప్రయాణించి ఇంకా తుపాను ప్రభావం కలిగిన ప్రాంతాలను పరిశీలించి, వాకాడు, కనిగిరి తున్నలపాలెం, పర్చూరు, కొత్తపట్నం, అంశాలు కష్టాలు కష్టాలుగా ఉన్నవారిని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి, ఆ ప్రాంతాలలో జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకున్నట్లు శ్రీ సరాస్ వివరించారు.

అంతేకాక జరిగిన నష్టంఎంతో వెంటనే తాము అంచనా వేయడం మంచిదికాదు. వివిధ గ్రామాలలో చేరిన ఎంతమందికి జరిగిన నష్టం గురించి రాష్ట్ర అధికారులను అడిగి తెలుసుకుంటామని అని అంచనాకన్నా నష్టాన్ని అంచనా వేయగలమని అయన చెప్పారు.

నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో కష్టాలలో పాటు ఇతర అధికారులు బాధితులకు సహాయం అందించడానికి సమర్థవంతంగా కృషి చేస్తున్నారని అయన ప్రశంసించారు.

సూళూరుపేట ప్రాంతంలో సుమారు 4వేల పశువులు చనిపోయాయని ఇటీవల పశువుల కిచేరాలను తాకి పెట్టారని అయన అన్నారు. పుర్రలోట అనే గ్రామంలో 81మంది మరణించారని ఒక కుటుంబంలోనే 4గురు మరణించారని అయన అన్నారు. సహాయం సక్రమంగా అందటం లేదని తమతో ఎవరు ఫిర్యాదుచేయలేదని అయన అన్నారు.

ఇంకా 80 గ్రామాలు నీటిలోనే ఉన్నాయని అయితే తుపాను ప్రాంతంలో ఇప్పటికి రోడ్డుపై ప్రయాణించడం ఇబ్బందిగా లేదని, ఇప్పటికి కలిగిన నష్టం అంతా కష్టాలు కష్టాలుగా ఉన్నవారికి ధైర్యం చెప్పి, ఆ దిశగా చూస్తే నష్టపరిహారం బెంగళూరులో సి.పి.ఎం ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి రామారావు చెప్పారు.

సైకిల్ గుర్తు : నామినేషన్లవాదం త్రోసివేత

న్యూఢిల్లి, నవంబర్ 21

అవిభాజ్య తెలుగుదేశంపార్టీకి కేటాయించిన ఎన్నికల చిహ్నం సైకిల్ గుర్తును సంబంధంచేయాలన్న ఆ పార్టీనుంచి చీలిపోయిన నాదెండ్లభాస్కరరావు వర్గం చేసిన అభ్యర్థన ఎన్నికల కమీషన్ తిరస్కరించింది.

ఎన్నికల చిహ్నం కేటాయింపుకు సంబంధించి ఇదివరలో దాఖలైన కేసును వచ్చే ఎన్నికల దాకా అలా ఉంచుతామని తనకు ప్రస్తుతానికి ప్రతిపక్షపు పార్టీ ఎన్నికల గుర్తును కేటాయించే స్థితిలేదని చెప్పిన చీఫ్‌ఎలక్షన్ కమిషనర్ శ్రీ ఆర్. కె. త్రివేది తమను కలుసుకున్న నాదెండ్లవర్గం నాయకులకు స్పష్టంచేశారనే కమీషన్ కార్యదర్శి శ్రీ కె. గణేశ్ తెలిపారు.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఈవర్గం వారు కోరిన ప్రకారం వారి అభ్యర్థులకు ఎన్నికల చిహ్నాలు కేటాయించేటప్పుడు ఇదివరకే ఇచ్చిన తీర్పును పరిశీలిస్తుంది. అలా చేస్తే ఇండిపెండెంట్ల మీ వారికి ఎన్నికల చిహ్నం కేటాయించేటప్పుడు కొంత ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. అయితే ఉదయించే సూర్యుని బహుమతి స్వేచ్ఛాచిహ్నంగా ఈ వర్గానికి కేటాయించే విషయాన్ని కమీషన్ పరిశీలిస్తుంది.

శ్రీ ఎన్.టి. రామారావు నాయకత్వం లోని తెలుగుదేశం పార్టీ గుర్తించబడిన పార్టీ అని, తనకు శ్రీ నాదెండ్ల వర్గాన్ని మరోపేరిట పార్టీ పెట్టకోవలసి కోరడం జరిగిందని శ్రీ గణేశ్ చెప్పారు.

అమితాబ్ పోటీ

బొంబాయి, నవంబరు 21:

ప్రముఖ చలన చిత్ర నటుడు శ్రీ అమితాబ్ బచ్చన్ లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేయవచ్చు బొంబాయిలో ఓటర్ల జాబితాలో తమ పేరున్నట్లు సర్టిఫికేట్ లేఖ సేకరించినా అయన నేడు తన కార్యదర్శిని కలెక్టరేట్‌కు పంపారు నామినేషన్ దాఖలు చేయడానికి ఈ సర్టిఫికేట్ అవసరం.

లోక్‌సభకు పోటీ: ఎన్టీఆర్ విహారాంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 21

లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే విషయానికొస్తే ఇంకా నేనెలాటి నిర్ణయం తీసుకోలేదు. పోటీచేస్తానో చేయనో కూడా ఖచ్చితంగా చెప్పలేను అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్టి రామారావు చెప్పారు.

నేటి పాయింతాలం శ్రీ రామారావు ఢిల్లీనుండి వచ్చిన తర్వాత విలేకరులతో మాట్లాడుతూపై విషయాన్ని చెప్పాడు. గుంటూరు, కృష్ణా జిల్లాల నుండి పోటీ చేయమని మీద్దరి వత్తిడి వస్తున్నదటగా అని శ్రీ ఎన్టీఆర్ అడిగితే "దాదాపు ఒక్క కృష్ణా-గుంటూరు జిల్లాలనుండే కాదు అందరూ అభిమానంతో అడుగుతున్నారు నన్ను తమ తమ నియోజకవర్గాల నుండి పోటీ చేయమని ఎన్నికలకు అందరి ఎంపిక పూర్తయిన తర్వాత పోటీ చేసే విషయాని ఆలోచిస్తాను. ఏ విషయమైనా మీకు చెబుతాను కదా" అని అన్నారు.

తానెప్పుడూ ప్రతిపక్షాల ఐక్యతకోసం జనవాదినుల సభలో జరిగిన చర్చలలో కూడ తన అభిప్రాయమే వ్యక్తమైంది. అందరూ కూడగట్టుకొని ముందుకు వెళ్ళాలన్న అవగాహనకు ప్రతిపక్షనాయకుల తర్వాత అయన పేర్కొంటూ ఎస్సాయిలో వైశాసరే ఇలాంటి కిరణ చేసికున్న తర్వాత ఆ ప్రాంతంలో బలంగా ఉన్న పార్టీతో ప్రతిపక్షాలు అవగాహన కుదుర్చుకోవాలని తాను నూటికి నూరు శాతం ప్రాయంగా దానికి వారు అంగీకరించారని చెప్పాడు. ఆ దిశగా చూస్తే పశ్చిమబెంగాల్‌లో సి.పి.ఎం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం బలమున్న పార్టీలు కనుక రాష్ట్రస్థాయిలో ఇతర పక్షాలు వీటితో అవగాహన కుదుర్చుకోవాలని తాను వారితో చెప్పినట్లు అయన తెలిపారు.

రాష్ట్రంలో ప్రతిపక్షాలనడుమ తర్వాత ఎంతవరకొస్తాయని ప్రశ్నిస్తే కంకాలు చర్చలు కొనసాగుతూనే వున్నాయని శ్రీ ఎన్టీఆర్ చెబుతూ "ఇప్పుడు సీటు విషయంలోనే సి.పి.ఎం, సి.పి.ఐ. మధ్యపేచీ వచ్చింది. ఈరోజు మిత్రపక్షాలతో చర్చలు జరుపుతాను" అని అన్నారు.

పట్టపగలు బాంక్ దోపిడి

న్యూఢిల్లి, నవంబరు 21:

ఇవేళ పట్టపగలు మెహ్రౌలీ బదర్‌పూర్ రోడ్డులో లాల్‌కు నీ గ్రామంవద్ద గల అలహాబాద్ బాంకులోకి పెద్ద దొంగతనం జరిగింది. తుపాకులు, కిస్తోళ్ళతో వచ్చిన అయిదుగురు 7 లక్షలు దోచుకున్నారు 12 నిముషాల్లో పనిపూర్తి చేసుకొని దాంకు నుంచి జారుకుపట్టారు అని పోలీసులు చెప్పారు.

"పిల్లి-కోతికథ అవుతుంది"

"మిమ్మల్నెలాగూ పోటీచేయమని మీ అభిమానులు అడుగుతున్నారు కదా! అమ్మం సీటు విషయంలో బామపక్షాల వారిద్దరికీ పేచీవచ్చింది కనుక మీరే ఆ సీటునుండి పోటీ చేస్తే ఎలాటి పేచీ వుండదు" అని ఒక విలేకరి శ్రీ ఎన్టీఆర్‌తో అంటే అయనవ్వేస్తూ "పిల్లి-కోతికథగా మారుతుంది" అనివస్తే తనను కలుసుకోవడానికి వచ్చిన కేంద్ర మంత్రులతో మాట్లాడేందుకు వెళ్ళారు.

రెండుమూడురోజుల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తానని శ్రీ ఎన్టీఆర్ ఆదివారం ఒక విలేకరితో చెప్పారు.

రాష్ట్రంలో మిత్రపక్షాలకు 12 స్థానాలు?

న్యూఢిల్లి, నవంబరు 21

ఆంధ్రప్రదేశ్‌లో సీట్ల సర్దుబాట్లపై మిత్రపక్షాల మధ్య ఒప్పందం కుదిరినట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఇక్కడి ప్రకటించారు. మొత్తం 42 స్థానాలలో ను ఎనిమిదింటిని- సి. పి. ఐ. సి. పి. ఎం, బి. జె. పి, లకు రెండేసి వదులుతున్న, కాంగ్రెస్ (ఎస్) జనతాలకు ఒక్కొక్కటి వదులుతున్నట్లు ఇవ్వడానికి తెలుగుదేశం సమ్మతించింది. డి. ఎం. కె. పి, కొన్ని నియోజకవర్గాల పేర్లు చెప్పి, వాటిని తమకు ఇవ్వాలని కోరుతున్నదని ఆ విషయం పరిశీలించవలసిన ముఖ్యమంత్రి తెలిపారు. ఆదేశంగా రాష్ట్రపతి సంజీవయ్యతో కోర్కెపడుతూ పరిస్థితిని వివరిస్తున్నామన్నారు తమ పార్టీ అభ్యర్థుల జాబితా త్వరలో ప్రకటిస్తామన్నారు. శ్రీ దత్తకరి చెన్నారెడ్డి నాయకత్వంలో డి. ఎం. డి. పి కి రిపబ్లికన్ పార్టీకికూడా చోటిస్తాం లభించవచ్చు.

లోక్‌సభ ఎన్నికలు కాంగ్రెస్ (ఐ) కి అనుకూల వాతావరణంలో జరుగుతున్నందున జనసమితులో ప్రతిపక్షాలపై ఆధారపడి ఉన్నందున శ్రీ రామారావు లోక్‌సభ సీట్ల విషయంలో పట్టుపట్టరని భావించబడుతోంది. మిత్రపక్షాలకు వ్యతిరేకిస్తున్న తీరు కూడా ముఖ్యమంత్రి తమపై ఆధారపడి వున్నారన్న విషయాన్ని ఎప్పటికప్పుడు గుర్తుచేస్తున్నదనే భావిస్తున్నారు. మామూలుగా అయితే సంస్థాపైన యీ పరిస్థితిని తట్టుకొనడంలో ముఖ్యమంత్రికి చిక్కువచ్చేదని లోక్‌సభ ఎన్నికల జరుగుతున్న వాతావరణం కారణంగా ఆయన చేరికగా ఐనట్ట పరిస్థితులు కలిగిందని ముఖ్యమంత్రికి సన్నిహితులుగా ఉంటున్న కొందరు జనసమితి నాయకులు అంటున్నారు.

మిత్రపక్షాలపట్ల వైఖరిని చూపడం మరో విధంగా కూడా శ్రీ రామారావుకు ప్రయోజనకరమే ని తెలుగుదేశం వర్గాల వారు అంటున్నారు. అధికారంలేని శ్రీ వసంత్‌సింగు యు.పి.లో మొదటినుండి తుండగా శ్రీ రామారావు యీ విధంగా చేయడం ప్రతిపక్షాలకు ఒక పాఠం చెప్పి సీట్ల బాగాలడని కూడా అంటున్నారు. ఇటు రాష్ట్రంలోని 42 స్థానాలలో తమ పార్టీలకు ఎన్ని స్థానాలు ఇచ్చి తంగా వస్తాయో తెలుగుదేశంకాని మిత్ర పక్షాలు కాని చెప్పలేక పోతున్నాయి. కాంగ్రెస్ వారు మాత్రం మంచి దీమాగా కనుపించ కోవచ్చు.

ఈరోజుకూడా

ప్రభుత్వం హోటళ్ళలో కాఫీ టీలు కొన్నితినుబండారాలకు గరిష్ట ధరలను నిర్ణయించినందుకు నిరసనగా గురువారం కూడా జంటనగరాల్లోని మాంసాహార హోటళ్ళు, ఇరానీ హోటళ్ళు మూసివేస్తారు. మామూలు హోటళ్ళుకూడా కొని మూతపడవచ్చు.

మంగళవారంరాత్రి పొద్దుపోయేవరకూ జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు హైదరాబాద్ హోటల్ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. రామలింగరాజు చెప్పారు.

రేపు ముఖ్యమంత్రిని కలుసుకున్న మీదట రాత్రి సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తామని అయన తెలియజేశారు.

వాజ్‌పేయి నియోజకవర్గం మార్పు

భోపాల్, నవంబరు 21:

భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ నియోజకవర్గంనుంచి పోటీ చేస్తారు.

భారతీయ జనతాపార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఆమోదించిన అభ్యర్థుల జాబితాలో గ్వాలియర్ నియోజకవర్గం శ్రీ వాజ్‌పేయికి కేటాయించబడింది.

రెండవ ఎన్నికలలో శ్రీ వాజ్‌పేయి న్యూఢిల్లి నియోజకవర్గంనుంచి జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఇం. కాం. అభ్యర్థి శ్రీ స్టీఫెన్‌పై కేవలం 5045 ఓట్ల తేడాతో గెలిచారు.

1980 లోక్‌సభ ఎన్నికలలో ఢిల్లీలోని 7 లోక్‌సభస్థానాల్లో 6 స్థానాలను ఇం.కాం గెలుచుకోగా మిగిలిన ఒకేఒక స్థానాన్ని శ్రీ వాజ్‌పేయి స్వల్పమెజారిటీతో గెలిచారు. ప్రస్తుత పరిస్థితులలో ఢిల్లీ అంతటా కాంగ్రెస్ అనుకూలతతో ఆయనను మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌కు మార్చటం జరిగింది.

మధ్యప్రదేశ్ ఇం. కాం వర్గాలను సరిచేసి గ్వాలియర్ స్థానానికి ఇం. కాం. అభ్యర్థిగా శ్రీ శశిభూషణ్ ఎంపిక చేయబడినది. శ్రీ శశిభూషణ్ ఒకా నొక సమయంలో కాంగ్రెసులో వి యంగ్‌టర్క్ ప్రముఖులలో ఒకరు.

శ్రీ వాజ్‌పేయి, శ్రీ శశిభూషణ్ ఒకే ప్రాంతానికి చెందినవారు.

శ్రీ వాజ్‌పేయి 1971లో గ్వాలియర్ నుంచి లోక్‌సభకు ఎన్నికైనారు.

బి. జె. పి. కేంద్ర పార్లమెంటరీబోర్డు యింతవరకూ మధ్యప్రదేశ్‌లోని 40 స్థానాలలో 30 సీట్లకు తన అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది.

కలెడోస్కోప్

అతనితో గొడవ పెట్టుకుంటే రేపు మీ నామినేషను పత్రం ఎవరు పూర్తిచేసి పెడతారూ ?

ONE PRESTIGIOUS CERTIFICATE GUARANTEES YOU TRUST, SERVICE, GROWTH & PROSPERITY

AJANTA, AMAR, ANJALI, BINDAL, CRYSTAL, FEMINA, HAWKINS, KISHCO, KITCHENMATE, KAJALKIRAN, LADY LOVE, MAJESTIC, MEERA, M BRAND, NUWARE, NLELAM, NIRLEP, PRIYA, REACH, RAMA, SUPER SWAN, SUPER COOK, VSSWI, VAISHALI, VAPE, VINSAN.

Send your dealership enquiries immediately to: DISTRIBUTORS FOR A.P. Mahavir Enterprises TILAK ROAD, HYD-1 PHONES: 221198 34819

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదారులు మరియు భవనముల శాఖ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి) మెకానికల్ డివిజన్, కుకట్‌పల్లి, హైదరాబాద్

టెండరు నోటీసు నం. 3/84-85 తేదీ 10-11-1984

రంగారెడ్డి జిల్లా కుకట్‌పల్లి వద్దగల ఆర్&బి మెకానికల్ వర్క్ షాపు లోగల యీ క్రింద తెలిపిన ఎమిక్షాని యంత్రాలను (మిషనరీ) ఉన్న చోటనే, వున్న విధంగానే అను పద్ధతిమీద అమ్ముటకుగాను వీలువేసిన టెండర్లు 20-12-84 నాడు మ. 3 గంటల వరకు యీ క్రింది సంతకదారునిచే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి) మెకానికల్ డివిజన్, కూకట్‌పల్లి, హైదరాబాద వారి కార్యాలయంలో అందుకోబడి, అదేరోజు మ. 3-30 గంటలకు హాజరైన టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి) మెకానికల్ డివిజన్, హైదరాబాద్ వారి చే తెరవబడును.

టెండర్లు దిపార్టుమెంటు వారి టెండరు షెడ్యూళ్ళలోనే దాఖలుపర్చవలెను వీటి వేసిన కవరు మీద "మిషనరీ పేరును స్పష్టంగా వ్రాయవలెను. ప్రతి పని చేయుని ప్లాంటు యొక్క టెండరు షెడ్యూలు ఖరీదు రూ.16/- టెండరు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పొందగోరే టెండరుదార్లు టెండరు షెడ్యూళ్ళ సరఫరా చేయువలసిందిగా కోరుతూ దరఖాస్తు పెట్టుకొని దానితోపాటు తమ చిరునామా తగిలించిన రెండు స్టాంపులు అంటించిన 250X40 సెం.మీల కవరును జత పర్చి పంపవలెను.

పోస్టు ద్వారా పంపబడిన టెండరు షెడ్యూళ్ళు రవాణాలో పోయినను, లేదా నష్టం కల్గినను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్&బి మెకానికల్ డివిజన్ హైదరాబాద్ వారు బాధ్యత వహించరు.

టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తులు అందుకోబడు ఆఖరు తేదీ. 5-12-84 టెండరు షెడ్యూళ్ళను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్&బి మెకానికల్ డివిజన్ హైదరాబాద్ వారి కార్యాలయ నుండి పొందవచ్చును.

5-12-84నాడు లేదా అంతకుముందుగా అందుకోబడిన చెల్లుబాటైన దరఖాస్తులను 8-12-84 నుండి 11-12-84నాటి వరకు ఆఫీసువేళలో టెండరు షెడ్యూళ్ళు జారీ చేయబడును.

మిషనరీ యొక్క పూర్తి వివరాలు టెండరు షెడ్యూళ్ళలో యివ్వబడినవి.

అనర్హులు టెండరుదారులు తమ టెండరు విలువలో 25% సొమ్మును ధరావత్తు సొమ్ము క్రింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్&బి మెకానికల్ డివిజన్ హైదరాబాద్ వారి పేర్న హైదరాబాద్‌నందు చెల్లింపబడునట్లు ఏదేని షెడ్యూళ్ళ బ్యాంకు మీద డిమాండు డ్రాఫ్టు రూపంగా ప్రతి టెండరుతోపాటు పంపవలెను. ప్రతి టెండరునకు విడివిడిగా డిమాండ్ డ్రాఫ్టులు దాఖలు పర్చవలెను.

అనర్హుల టెండరుదారులు యిందుకు సంబంధించిన డిపాజిట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్&బి, మెకానికల్ సబ్ డివిజన్ నం. I&II మరియు కరీంనగర్ వారి, లేదా ఆయా స్థలములవద్దగల మెకానికల్ సెక్షన్ ఆఫీసర్లను సంప్రదించి. మిషనరీని తనిఖీ చేసికొనవచ్చును.

టెండరు షెడ్యూళ్ళకు పంపు దరఖాస్తుల మీద మరియు టెండరు షెడ్యూళ్ళగల కవరు మీదను మిషన్ యొక్క క్రమ సంఖ్య మరియు పేరును స్పష్టంగా తెలియజేయవలెను

టెండరు దరఖాస్తుదారునియొక్క పూర్తి విలాసం కవర్లమీద స్పష్టంగా వ్రాయవలెను.

ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించే అధికారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్&బి మెకానికల్ డివిజన్, కుకట్‌పల్లి వారు కల్గియున్నారు.

అమ్ముటకు దయపెట్టిన పనికిరాని మిషనరీ (ఉన్నచోటనే ఉన్న విధంగానే) జాబితా యీ క్రింద యివ్వబడింది.

క్రమ సంఖ్య	మిషనరీ యొక్క సంక్షిప్త వివరణ	స్థలం
1)	మార్షల్ సన్స్ స్టీమ్ రోడ్డురోలర్ నం. 75676 (బాయిలర్ నం AP 407) లభించగల భాగాల వగైరాలతో సహా-వెనుక రోల్సులేకుండా	ఆర్&బి మెకానికల్ వర్క్ షాపు, కూకట్‌పల్లి. ఆర్. ఆర్. జిల్లా
2)	టాటా మార్షల్ స్టీమ్‌రోడ్ రోలర్ నం. 1302 (బాయిలర్ నం AP 646) (లభించగల భాగాలు వగైరాతో సహా) ముందు మరియు వెనుక రోల్సుతో సహా.	డిటో
3)	మార్షల్ స్టీమ్ రోడ్డు రోలర్ నం. 88083 (బాయిలర్ నం. AP 320) లభించగల విడి భాగాలు వగైరాలతో సహా, ముందు మరియు వెనుక రోల్సు లేకుండా	డిటో
4)	ఎస్. ఎస్ మరాటి తయారి అస్ఫాల్ట్ మిక్చర్ నం. 1207/5 7cft కట్టర్ డ్రమ్ అసెంబ్లీ లేదు. దాను షాఫ్టు 38 ఎత్తు గ్యాస్ మరియు 67 ఎత్తు గల గియర్ వగైరాతో సహా.	డిటో
5)	మిల్స్ బిటి మిక్చర్ నం. BB64/376 ఇంజెక్ ఇంజన్‌తో లభించబడింది. లభించుచున్న విడి భాగాలతో సహా. క్లచర్ డ్రమ్ అసెంబ్లీ. షాఫ్టు బేరింగ్ వగైరా లేకుండా	డిటో
6)	మార్షల్ స్టీమ్ రోడ్ రోలర్ నం. 88453 (10-12) టన్స్ కెపాసిటీ - బాయిలర్‌లో చేరి వుంది. లభించుగల విడి భాగాలతో	ఇన్స్పెక్షన్ బంగ్లా సూర్యాపేట
7	మార్షల్ స్టీమ్ రోడ్, రోలర్ నం. 88144 సింగిల్ సిలిండర్ (10-2) టన్స్ కెపాసిటీ లభించుచున్న విడి భాగాలతో	ఇన్స్పెక్షన్ బంగ్లా మిర్యాలగూడ.
8,	జాన్ పౌలర్ స్టీమ్ రోడ్ రోలర్ నం. 13813 8-10) టన్ కెపాసిటీ లభించుచున్న విడి భాగాలతో	డిటో
9)	T స్టీమ్ స్టీమ్ రోడ్ రోలర్ నం. 2510 (10-2) టన్. లభించుచున్న విడిభాగాలతో సహా	ఇన్స్పెక్షన్ బంగ్లా, భువనగిరి
10)	పెట్రోల్ ఫోర్డ్ జీప్ నం APG 1883 లభించుచున్న విడిభాగాలతో	ఆర్ & బి మెకానికల్ వర్క్ షాపు కూకట్‌పల్లి ఆర్. ఆర్ జిల్లా
11)	పెట్రోలు పిల్లీస్ జీప్ APM 713 లభించుచున్న విడిభాగాలతో	డిటో
12)	ఆవెలింగ్ బెడ్‌ఫోర్డ్ డిజెల్ రోడ్ రోలర్ ఆర్ & బి డివిజన్ నం A 426, లభించుచున్న విడిభాగాలు మహబూబ్‌నగర్ వగైరాలతో-వెనుక రోల్సు లేకుండా	

జి. సూర్యారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్&బి
మెకానికల్ డివిజన్, హైదరాబాద్

DIPR No. 2979/Ad 1/C2/84

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Editor: S. Radha Krishna. Phones: 36992, 35867.



తుఫానువల్ల అగిపోయిన ప్రయాణీకులకు ఆహారపు పొట్లాలు తీసుకువెళ్లి. సూళ్ళూరుపేటనుంచి గూడూరు తిరిగి వస్తున్నప్పుడు మామిడి కాలువపై వంతెన కూలిపోగా ఇంజన్ సీటులో పడిపోయింది. డ్రయివరు దైవ వశాత్తు తప్పించుకున్నాడు.

ఎం. పి. ల శపథం

న్యూఢిల్లీ, నవంబరు 21: మహాత్మాగాంధి, నెహ్రూ శ్రీమతి గాంధి అశించిన విధంగా భారతదేశాన్ని శక్తివంతమయిన సుసంపన్నమయిన దేశంగా తీర్చిదిద్దాలని శ్రీ రాజీవ్ గాంధికి అండగా నిలవాలని 10 మంది ఎం.పి.లు శపథం తీసుకున్నారు. పార్లమెంటేరియన్ల సంఘం ఆధ్వర్యాన జరిగిన శ్రీమతి గాంధి 68వ జన్మదినోత్సవ సభలో పలువురు ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి "మత సామరస్య ప్రవక్త"గా వర్ణించారు.

"దేశ ఐక్యత, ప్రాదేశిక సమగ్రత కాపాడడంలో ఇందిరాగాంధి ఎదుర్కొన్న కష్టాలను త్యాగం చేయడంలో ఆమె తన జీవితాన్నే త్యాగం చేశారు. వారి విధానాలను అభివృద్ధి పరిణామక్రమంలో సమీక్షించగా గావించిన కృషి అద్భుతం. దేశ ప్రజలు ఆమెకు ఋణపడ్డారు." అని వక్తలు తమ ప్రసంగాలలో పేర్కొన్నారు.

లోక్‌సభ సభాపతి శ్రీ బిజ్కర్ అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ సహకార పారిశ్రామిక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు లిమిటెడ్

3-4-447/4/8, బర్కత్‌పురా, హైదరాబాద్-500 027

జీపులు అమ్మకము

మా బ్యాంకు యొక్క తక్కువ దిగువ చూపబడిన మోటారు వాహనములు ఉన్న పరిస్థితులలో దిగువ కనబరచిన విధముగా వేలము వేయబడును.

వరుస నం.	వివరములు	తయారు చేయబడిన సం॥	వేలము వేయు తేదీ సమయం	వేలము వేయు స్థలము
1)	మహీంద్ర&మహీంద్ర స్టేషన్ వాగన్ డీజెల్ ADR 5431	1976	25-11-84 ఉదయం 11 గం. లకు	3-4-447/ 448 సహకార భవన్, బర్కత్‌పురా హైదరాబాద్-27
2)	హిందుస్తాన్ ట్రక్కర్ డీజెల్ ATL 8469	1980	డిటో	డిటో
3)	మహీంద్ర&మహీంద్ర జీపు డీజెల్ ADY 4451	1969	డిటో	డిటో

వేలము షరతులు

1. మోటారు వాహనములు ఉన్న పరిస్థితులలోనే అమ్మబడును.
2. వేలములో పాల్గొనువారు మోటారు వాహనము ఒక్కంటికి రూ 3000/- ధరావత్తు సొమ్ము రొక్కము వేలమునకుముందు చెల్లింపవలెను.
3. వేలము వేయురోజు ఉ. 9 గం.ల నుండి 11 గం.ల వరకు వేలము వేయు స్థలమునందు మోటారు వాహనములను పరీక్ష చేసుకొనవచ్చును.
4. వేలములో నెగ్గినవారు పాడిన మొత్తములో సగభాగము వెంటనే చెల్లించి మిగిలిన సగము వారము రోజులలో చెల్లించి వాహనమును స్వాధీనపరచుకొనవలయును. అట్లు కాని యెడల చెల్లించిన పూర్తి మొత్తము కోల్పోవడము.
5. వేలము ఎట్టి కారణముగాని వివరముగాని తెలియపరచవలసిన అవసరము లేకనే రద్దు చేయుటకు బ్యాంకునకు పూర్తి అధికారముకలదు.

మేనేజింగు డైరెక్టర్

లారీలపై పలువురు అధికారుల పెత్తనం తగ్గించడానికి రవాణా మంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 21: లారీలపై పలువురు అధికారుల పెత్తనం తగ్గించడానికి ప్రయత్నిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ అర్. రాజగోపాలరెడ్డి లారీల యజమానులకు హామీ యిచ్చారు.

నిన్న సాయంత్రం ఇక్కడ కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘం హాలు మొదటి అంతస్తు ప్రారంభోత్సవం పండగ్రంగా జరిగిన సభలో మంత్రి ప్రసంగిస్తూ, ఒకే చోట పలువురు పెత్తనం చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతాయన్నారు. తెలిసీతెలియక పొరపాట్లు జరిగితే అధికారులు సానుభూతితో పరిశీలించాలని కోరారు.

శ్రీమతి ఇందిరాగాంధీ మరణించిన సమయంలో దేశం యావత్తు స్తంభించిన కారణంగా, ఆ సమయంలో వస్తువులు కట్టడానికి అవకాశం లేనందువల్ల పెనాల్టీలను రద్దు చేయవలసిందిగా ఆర్. టి. ఓ. అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు.

ప్రభుత్వంమీద బాధ్యతలు పెరిగిపోయాయనీ, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ప్రజలఅవసరాలనుతీర్చడానికిబాలడంలేదనీ అందువల్ల డీజిల్ ఆయిల్, స్పేరుపార్టుల మీద అమ్మకం పన్ను తగ్గించడం సాధ్యపడదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

విజయవాడలో మరొక లారీస్టాండుకు నగరపాలక సంస్థ స్థలం యిస్తే, ప్రభుత్వం సహకారం అందజేస్తుందనీ, విజయవాడలో డ్రైవింగ్ పాఠశాల ఏర్పాటు విషయం పరిశీలిస్తామనీ, వర్షాల గురించి కూడా పరిశీలిస్తామనీ, మంత్రి హామీ యిచ్చారు.

రాష్ట్రంలో రోడ్లను అభివృద్ధి పరచవలసిన అవసరం ఎంతయినా వుందని అన్నారు.

సమస్యలను పరిష్కరించు కోడానికి నిరంతరం చర్చలుజరుపుతూ వుండాలని శ్రీ రెడ్డి సూచించారు.

రోడ్డురవాణా కార్యాలయాలకు స్వంత భవనాలు నిర్మించడానికి స్థూలంగా నిర్ణయించామనీ, నగర పాలకసంస్థ స్థలం యిచ్చినట్లయితే విజయవాడలో మొదటగా భవన నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు.

సభకు విజయవాడ మేయరు శ్రీ లంకా గోవిందరాజులు అధ్యక్షత వహించారు. ఇక్కడి ఆర్.టి.ఓ. ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో 10 శాతం కార్పొరేషన్‌కు యివ్వాలని మేయరు విజ్ఞప్తి చేశారు.

కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ కొత్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కేశవరావు, రాష్ట్ర సంఘ కోశాధికారి శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు లారీ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

కాసన మండలి సభ్యుడు శ్రీ సర్వింగ్ నాయక్ కూడా ప్రసంగించారు.

జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉప్పలపాటి సుబ్బారావు మంత్రికి వినతి పత్రం సమర్పించారు.

విజయవాడ అర్బన్‌జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ అంబా సుబ్బారావు కూడా వేదికపై ఆసీనులయ్యారు.

జిల్లా సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ వీరయ్య వందనసమర్పణ చేశారు.

ఫిజికల్ డైరక్టర్లకు, లైబ్రేరియన్లకు యు.జి.సి. వేతనాలు

హైదరాబాద్, నవంబరు 21: డిగ్రీ, యూనివర్సిటీ కళాశాలల్లో పని చేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లకు, లైబ్రేరియన్లకు సవరించిన యు. జి. సి. స్కేళ్ళను 10 ఎప్రిల్ మొదటితేదీన్నుండి వర్తించేటట్లు ఆదేశాలు జారీచేసినందుకు ఆంధ్రా [ఎఫ్ ఎప్ సి.టి.ఎ] చైర్మన్ ఎం.జి. మాణిక్‌రావు, సెక్రటరీ ఎ. రామయ్య ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 78 జనవరి 1వ తేదీ తరువాత నియమితులయిన వారికి కూడా కాస్త్రదివ్యలాభం చేకూరేటట్టు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

6 సూత్రాలఅమలు: పిర్యాదులకు గడువు పొడిగింపు

హైదరాబాద్, నవంబర్ 21: రాష్ట్రపతి ప్రకటించిన 6 సూత్రాల కార్యక్రమం అమలులో అవకతవకలు గూర్చి విచారించడానికి ప్రభుత్వం నియమించిన ఏకసభ్య విచారణ సంఘం సర్వీసులనుండిగాని వ్యక్తులనుండిగాని పిర్యాదులు అందుతూనే గడువు డిసెంబరు 31 వరకు పొడిగించబడింది. ఇంతకంటె గడువు ఇచ్చేదిలేదని ఆ సంఘం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

ఇందిరాప్రియదర్శిని అవార్డు

న్యూఢిల్లీ, నవంబరు 21: కలకత్తాకు చెందిన పాపాలీ సంస్థ "స్వరలహరి" ఏర్పాటు చేసిన 'ఇందిరా ప్రియదర్శిని 'అవార్డు' ప్రముఖ హిందీ రచయిత, రాజ్యసభసభ్యుడు శ్రీ శ్రీకాంత్ వర్మకు లభించింది.

పులి బిడ్డకు ప్రియదర్శిని పేరు

హైదరాబాద్, నవంబరు 21: ఇటీవల మైసూరు జంతు ప్రదర్శనశాలలో అమిరా అనే ఆడపులి కనిన పులి బిడ్డకు 'ప్రియదర్శిని' అని మాజీ ప్రధాని శ్రీమతి గాంధి స్మారకార్థం నామకరణం చేశారు.

అంటార్కిటికా బృందానికి రాజీవ్ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబరు 20: అంటార్కిటికాకు వెళ్లనున్న నాల్గవ భారత సాహస యాత్రికుల బృందానికి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు.

భారత బృందం ఈనెలాఖరులో గోవా నుండి బయలుదేరుతుంది.

"మీకు శుభం, క్షేమంగా వెళ్లిరండి" అని శ్రీ రాజీవ్‌గాంధీ వారికి ఒక సందేశం పంపారు.

శ్రీమతి ఇందిరాగాంధీ మూడేళ్ళక్రితం అంటార్కిటికా కార్యక్రమాన్ని ప్రారంభించారనీ, గతఏడాది అంటార్కిటికా హిమఖండంపై ఒక శాశ్వత స్థావరం ఏర్పాటు చేయటం ద్వారా ఈ కార్యక్రమం స్వల్ప వ్యవధిలో ఎంతో ప్రగతి సాధించిందనీ శ్రీ రాజీవ్‌గాంధీ తమ సందేశంలో పేర్కొన్నారు.

భారత బృందాలు అక్కడికి వెళ్ళి అమూల్యమైన వైజ్ఞానిక కృషి జరిపాయనీ, వారి సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందనీ అయన పేర్కొన్నారు.

నాల్గవసారి భారత బృందం అంటార్కిటికాకు బయలుదేరే సన్నాహంలోవుండటం దక్షిణ ధ్రువానికి కూడా వెళ్ళడానికి పథకం సిద్ధం చేయడం తమకుఆనందంగా వుందని ప్రధానమంత్రి అన్నారు.

పాలిటెక్నిక్ ఉపాధ్యాయుల ధర్నా

హైదరాబాద్ నవంబర్ 21 ప్రభుత్వ పాలిటెక్నిక్ సంస్థల లోని వివిధ ఉపాధ్యాయ సంఘాలను సమన్వయ పరచి నూతన 1982లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు సాంకేతిక విద్యాశాఖ డైరక్టరు అమలుపరచనందుకు నిరసనగా దాదాపు 100 మంది ఉపాధ్యాయులు సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరేటు వద్ద "ధర్నా" జరిపారు. ముఖ్యమంత్రి ఆదేశించినప్పటికి డైరక్టరు అమలు పరిచక పోవడమనకు నిరసనగా 20న డైరక్టరేయిట్ వద్ద పికెటింగు 27 నుండి రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులచే నిరవధిక నిరాహారదీక్ష సాంకేతిక విద్యాశాఖ డైరక్టరేట్ ఎదురుగా జరుపబడుతుందని ప్రధాన కార్యదర్శి తెలిపారు.

కాంగ్రెసు (ఐ) పై ఇ. ఎం. ఎస్. ఆరోపణ

బెంగుళూరు, నవంబరు 21: శ్రీమతి ఇందిరాగాంధీ హత్యను కాంగ్రెసు (ఐ) వారు రాజకీయ ప్రయోజనానికి వినియోగించుకొన ప్రయత్నిస్తున్నారని కాంగ్రెసు (ఐ)కి ఓటు చేయడమే స్వర్గీయ ప్రధానికి శ్రద్ధాంజలి సమర్పణ కాగలదనదలచుకున్నారని మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.యం.యస్. నంబూద్రిపాద్ నిన్న అరోపించారు.

లోగడ ఎన్నికలలో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానంగా ఓట్లు సమకూర్చి పెట్టింది, రానున్న లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) వారికి అమె మరణం ఓట్లు సంపాదించి పెట్టగలదని భావిస్తున్నారని శ్రీ నంబూద్రిపాద్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

బి.జె.పి. తో సీటుల సర్దుబాటు కుదుర్చుకోరాదన్న తమ పార్టీ నిర్ణయాన్ని అయన పునరుద్ఘాటించారు. బి.జె.పి. మతతత్వవాది కావడం కారణం కాదు. దాని విధానాలు పాతకాలపువి అని శ్రీ నంబూద్రిపాద్ వివరించారు.

వర్గశత్రువులను పట్టి తమ పార్టి జనతా పార్టీలో సంప్రతింపులు సాగిస్తుందన్నారు. 17 పార్టీలు ఒక సమావేశములో వివిధములయిన ఆర్థిక రదిరర అంశాలను చర్చించాయని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు. అందులో 8 పార్టీలు ఒక అభిప్రాయానికి వచ్చాయి. వాటిని అంగీకరించవలసిందిగా మిగతావారికికూడా విజ్ఞప్తి చేశామన్నారు. ఇది సాధ్యమైతే కాంగ్రెసు తప్పనిసరిగా ఓడిపోగలదన్నారు.

4వ అడిషనల్ జడ్జి కోర్టులో సిటి సివిల్ కోర్టు
హైదరాబాద్
I.A. No. 772 of 1982
in
O.S. No. 1162 of 1979
Between:
ఆంధ్రా బ్యాంకు, ప్రకాశ్‌నగర్ బ్రాంచి హైదరాబాదు
పిటిషనర్/ప్లెయింటిఫ్
మరియు
బి. కృష్ణమూర్తి&ఇతరులు
రెస్పాండెంటు/డిఫెండెంటు
To
శ్రీ బి. అంజయ్య గౌడ్ S/o వాలయ్య 16-2-518 గోషామహాలు మోజంజాహి మార్కెట్, హైదరాబాదు.
పైన తెలిపిన I.A.No.772/82 పైనలి డిక్రీకొరకు పైన తెలిపిన కోర్టులో మీ హాజరు కమిత్తుండి 30-11-84 నాడు ఉ 11 గం.లకు వాయిదావేయబడి వున్నది. మీరు హాజరుకాని పక్షంలో పదవ నియమం ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును
(కోర్టు ఉత్తర్వులతో)
(సం) వి. ఆర్. రెడ్డి
పిటిషనర్ తరపు అడ్వకేటు

విక్రయ ప్రకటన

ఈ విక్రయ ప్రకటన ద్వారా జనానికి తెలియ చేయడం ఏమనగా నేను ఒక ఇల్లు పాత నెం.13-1-1232/36 క్రొత్త నంబరు 13-1-1233/44 కుల్సుంపురా (నటరాజ్‌నగర్) హైదరాబాదును శ్రీ యస్. వై. సందయ్య తండ్రి యల్లయ్య నివాసము మహబూబ్‌నగర్ గారి నుండి కొనడానికి నిర్ణయము చేసి అడ్వాన్స్ ఇవ్వడమైనది. ఈ విషయములో ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలుంటే ఈ ప్రకటన ప్రచురించిన వారము లోపల ఈ క్రింది చిరునామాపై దస్తావేజులతో సహా నాతో కలిసి సంప్రదించగలరు. పైన తెలిపిన సమయము దాటిన తరువాత నేను విక్రయపత్రము రద్దుచేయడము ప్రకారము చేయబడుతుంది. తరువాత మీకు ఎలాంటి ఆక్షేపణలు యున్నా చెల్లనేరవు.
సమయము:
ఉ 7 నుండి 10 గం.
సా. 7 నుండి 10 గం. వరకు.
చిరునామా:
19-3-694/7/1,
పరిదర్వాజా పెద్దుల కుమార్ వాడి, హైదరాబాద్.
సయ్యద్ అఫ్జల్ అలీ
తండ్రి సయ్యద్ అస్గర్ అలీ

సెంట్రల్ క్వేటిల్ బిల్డింగ్ ఫార్మ్
కోరాపుట్
ఈ క్రింది వాటిని పరిపాలన నేయుటకు గాను డైరెక్టర్, సెంట్రల్ క్వేటిల్ బిల్డింగ్ ఫార్మ్, పి. ఓ. సుబేదా, జిల్లా కోరాపుట్, ఒరిస్సా-763002 వారిచే సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. (1) గోధుమ తవుడు 1800 క్వింటాళ్లు (2) పనుపు బొన్నులు 1800 క్వింటాళ్లు (3) ఉలవలు (కుల్తి) 600 క్వింటాళ్లు (4) నూనె తీసిన వేరుశనగ పిండి (గుజరాతీ) లేదా నూనె పిండి, లేదా తెలగపిండి 500 క్వింటాళ్ళు (5) మెలాసిసి 300 క్వింటాళ్ళు (6) మామూలు ఉప్పు-200 క్వింటాళ్ళు (7) గోధుమ భూసా 250 క్వింటాళ్ళు యుపి సంబంధములో గల టెండరు ఫారాలకు రూ 5/- చెల్లించి పై కార్యాలయం నుండి స్వయంగా గాని లేదా పోస్టు ద్వారా గాని పొందవచ్చును. టెండరు ఫారాలు 1984 తేదీనుండి 14 వరకు జారీ చేయబడి. 15-12-84 నాడు మ. 2 గంటల వరకు అందుకోబడి 15-12-84 నాడు మ॥ 3 గం. లకు తెరవబడును. davp 629(232)84

VISAKHAPATNAM STEEL PROJECT
(A Govt. of India Enterprise)
కన్‌స్ట్రక్షన్ డిపార్టుమెంటు
ప్రాజెక్టు ఆఫీసు: "ఏ" బ్లాకు, విశాఖపట్నం-530031

టెండరు నోటీసు

నెం. VSP-51 అస్ 1984-85 తేది 12-11-84

ఈ దిగువ పనులకుగాను అనుభవంగల కాంట్రాక్టర్ నుండి/వేదుకోలు సంస్థల నుండి/భారత ప్రభుత్వ మాజమాన్య సంస్థలనుండి కోట్స్ ఫారములో పిలువబడిన అనుఉంటేటు టెండర్లు కోరబడుచున్నవి.

1) పనిపేరు: విశాఖపట్నం స్టీల్ సిటీనకు గల ఇండియన్ నైబర్ హుడ్ నం IV నందు 198 నంబర్ B టైపు డ్వెల్లింగ్ యూనిట్లలో పవర్ మరియు లైటింగ్ డిస్ట్రిబ్యూషన్ (స్పెసిఫికేషన్ నం. VSP/TE-41)
2) ధరావత్తు సొమ్ము డిపాజిట్: టెండరు వేసిన విలువలో 1% (ఒక శాతం)
3) టెండరు డాక్యుమెంట్లు ఖరీదు: రూ. 51 స్వయంగా లేదా పోస్టు ద్వారా రూ. 66. టెండరు డాక్యుమెంట్లు ఖరీదును ఆంధ్రా ఇన్వెస్ట్ కగమ్ లిమిటెడ్-విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు పేర్న విశాఖపట్నంవద్దగల ఏదైనా పెద్దూళ్ల బ్యాంకు నందు చెల్లింపబడునట్లు పొందిన అకౌంట్ పేయీ డిమాండు డ్రాఫ్టుద్వారాగాని లేదా నగదురూపాన చెల్లించవలయును.
4) టెండరు డాక్యుమెంట్లు 22-11-84 నుండి 11-12-84 (మ. 3 గంటల వరకు)
5) టెండరు అందుకోబడు ఆఖరు తేదీ మరియు సమయం: 22-11-84 నాడు ఉదయం 11.00 గంటకు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (కాంట్రాక్టు) వారి కార్యాలయము ప్రాజెక్టు ఆఫీసు "ఏ" బ్లాకు విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు, విశాఖపట్నం-530031.
6) టెండర్లు తెరచు తేది మరియు సమయము: 22-12-1984 నాడు ఉదయం 11.30 గంటకు
7) పనిపూర్తి సమయం: 4 (నాలుగు) నెలలు
8) ప్రత్యేక నూచనలు:- టెండరు దారులు గత అయిదు సంవత్సరాలలో ఏ ఒక సంవత్సరంలో రు 3 (మూడు) లక్షలకు మించకుండా పట్టిన ఇటువంటి స్వభావంగల పనులను నిర్వహించి ఉండవలెను. ఇటువంటి అనుభవం కాలుకు సంబంధించిన టెండరు దాక్యుమెంట్ల కోసం పంపు అభ్యర్థనతో ఎదుటవలెను.
9) టెండరు డాక్యుమెంట్లగాని లేదా టెండరు చేయుటలో ఇచ్చిన విధమైన అలస్యములు సమ్మతము లేదా అందకపోయినను పేర్కొన ఇన్వెస్ట్ కగమ్ లిమిటెడ్ ఏ విధమైన బాధ్యత వహించదు.
10) టెండర్లు హామీరైన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షములో తెరవబడును.
11) ఏ కారణం చూపకనే టెండరు తిరస్కరించడము, ఏదేని లేదా అన్ని టెండర్లను పూర్తిగా/పాక్షికంగా అంగీకరించడము అధికారి కిరిర్వ చేసుకోనబడి మరియు విశాఖపట్నం స్టీలు ప్రాజెక్టు ఎటువంటి బాధ్యత వహించదు.

(Regd. Office: Project Office Complex, Visakhapatnam-530 031.)
Telex: 0495-284, 334 & 344 Grams: UBEAM

రాజీవ్ నాయకత్వం: జియా సంతృప్తి

న్యూయార్క్, నవంబరు 21: ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీతో ఇటీవల తాను జరిపిన సమావేశాలు పాకిస్తాన్ అధ్యక్షుడు జియావుల్‌హక్ అమెరికా వార్తా సంస్థ "యునైటెడ్ ప్రెస్ ఇంటర్నేషనల్"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంతృప్తి వెల్లడించారు. భారత దేశానికి అధ్యక్షుడయినప్పటి నుంచీ నాయకత్వం లభించింది కాబట్టి దేశాల సంబంధాల గురించితను చాలా ధైర్యంతో వున్నానని అనుకున్నారు. శ్రీ రాజీవ్‌గాంధీ ప్రపంచం గురించి చాలా విశాలమైన దృక్పథంగల వ్యక్తి అని అనుకున్నారు. జరిపిన చర్చలవల్ల తనకు దీటుగా అయినతో తోచిందని శ్రీ జియా చెప్పారు.

శ్రీమతి గాంధీ హత్యకు కొద్ది రోజుల ముందు ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితి వున్నదని, యుద్ధ మేఘాలు అలుముకుని వున్నాయని పాకిస్తాన్ అధ్యక్షుడు అ గీకరించారు. పరిస్థితిని చక్కదిద్దడానికి తాను చేయగలిగినదంతా చేశానని అయన అన్నారు.

పొరుగు అరేబియా ప్రభుత్వ సిద్ధాంతిపై అ దేశంలో వున్న పాకిస్తాన్ సైనిక దళాలను స్వదేశానికి పిలిపించాలనే పదవతుల గురించి ప్రశ్నించగా, అలా జరగలేదని. అయితే ఉద్రిక్త పరిస్థితి వున్న మాట నిజమని శ్రీ జియా చెప్పారు.

పాకిస్తాన్ కొద్ది రోజుల్లో కాశ్మీర్‌పై దాడి చేయబోతున్నదంటూ కొంత కాలం క్రితం శ్రీ రాజీవ్ గాంధీ చేసిన ప్రకటన గురించి ప్రశ్నించగా బాధ్యతలు లేనప్పుడు రాజకీయనాయకులు ఇలాంటి ప్రకటనలు చేస్తుంటారని, శ్రీ రాజీవ్‌గాంధీకి ఇప్పుడు పెద్దబాధ్యతలువున్నాయని, ఇటీవల అయినతో జరిపినచర్చలు తమకు సంతృప్తి కలిగించాయని శ్రీ జియా వివరించారు.

సిఖ్ఖు అధికారులకు పాకిస్తాన్ సహాయం చేస్తున్నదని, శిక్షణ ఇస్తున్నదని వస్తున్న వార్తలనే అయన ఖండించారు. ఇరు దేశాలమధ్య సుదీర్ఘమైన సరిహద్దు వున్నదని దొంగరవాణాకూడా సాధారణమని ఇదు సిఖ్ఖులు పాకిస్తాన్‌లో తలదాచుకొని వుండవచ్చునని అయితే పాకిస్తాన్ సిఖ్ఖులకు శిక్షణ ఇస్తున్నదనే మాటనిజం కాదని అయన చెప్పారు. భారతదేశంలో పంజాబ్‌లో సిఖ్ఖు మాజీ సైనికులు వున్నారని, వారికి పాకిస్తాన్ శిక్షణ ఇవ్వనవసరం లేదని అయన అన్నారు.



గౌలిగూడ మహంకాళి దేవాలయంముందు శ్రీమతి ఇందిరాగాంధీని సంస్మరిస్తూ పూలమాల వేస్తున్న ఎన్. ఎస్. యు. ఐ. నగరశాఖ అధ్యక్షుడు శ్రీ రాకేష్ జైస్వాల్, రాష్ట్రశాఖ అధ్యక్షుడు పి. సుధాకర్ రెడ్డి.

గౌలిగూడ మహంకాళి దేవాలయం ముందు అన్నదానం

హైదరాబాద్, నవంబర్ 21: నగర ఎన్. ఎస్. యు. ఐ. వారు స్వర్గీయ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జన్మదినం సందర్భంగా గౌలిగూడ మహంకాళి దేవాలయం ముందు జయంతిసభ చేశారు. యువకులు ఉస్మానియా అసుపత్రి, శ్రీమతి గాంధి చిత్రపటానికి నగర సభలో రక్తదానం చేశారు. పై కార్యక్రమాలకు రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ రాకేష్ జైస్వాల్ అధ్యక్షుడు శ్రీ పి. సుధాకర్‌రెడ్డి ఇందులు పూలమాల వేశారు.

పౌర సరఫరా సిబ్బంది సంఘానికి ఓంకార్ అధ్యక్షులు

హైదరాబాదు, నవంబర్ 21: రాష్ట్ర పౌర సరఫరా సంస్థ ఉద్యోగుల సంఘ సమావేశంలో యూనియన్‌కు శ్రీ ఎం. ఓంకార్ (ఎం.ఎల్.ఎ. ఎం. సి. సి (ఐ.)ను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

★ ఎన్నికల బహిష్కరణకు గుడిలో ప్రమాణం

అలూరు, నవంబరు 20: కర్నూలుజిల్లా అలూరు తాలూకా మార్లమడికి గ్రామస్థులు వచ్చేలోక్‌సభ ఎన్నికలను బహిష్కరించనున్నట్లు గ్రామ సర్పంచ్ శ్రీ మల్లప్ప తెలియచేశారు. గత పదేళ్ళుగా తమ గ్రామం ఎలాంటి అభివృద్ధి చెందలేదని కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేదని విన్నపాలు పంపి అలసిపోయామని ఎలాంటి ప్రయోజనం కలుగని దృష్ట్యా ఈసారి ఎన్నికలను బహిష్కరించగలమని చెప్పారు.

ఈ గ్రామానికి ముద్దబుమాగి నాగరకవని వల్లెలు చేరివున్నాయి. దాదాపు నాలుగు వేల వోటర్లున్నారు. గ్రామంలోని దేవాలయంలో గ్రామస్థుల గీత సర్పంచు ప్రమాణం చేయించారు అదికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కూడా పరిహరించ గ్రామాలయిన ఈ గ్రామాలను నిర్లక్ష్యం చేసిందని గత అసెంబ్లీ ఎన్నికల్లో నాయకుల హామీ విని చెడి ఓటేశామని గెలుపొందిన అభ్యర్థి నేటివరకు అడ్రసే లేకుండా ఉన్నాడని అందువల్ల దేవుని ఎదుట ప్రమాణం చేసి ఎన్నికలను బహిష్కరిస్తామని గ్రామస్థులుచెప్పారు. [కం]

★ ప్రేక్షకులను ఆకర్షిస్తున్న కేరళ పెవిలియన్

ఇండియా ఇంటర్‌నేషనల్ వాణిజ్య సంతలో కేరళ పెవిలియన్ వేలాది ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఆ పెవిలియన్‌లో అత్యంత ఆకర్షణీయమైన వస్తువులలో అరన్ మూలఅద్దం, అద్దం అనగా గ్లాస్ కాదు. లోహంతో తయారైన అద్దం. దాన్ని పాలిష్ చేసి చేసి అద్దంలా ఉపయోగపడేట్టు చేశారు. ఇందులో కేరళరహస్యం కేరళరాష్ట్రంలోని అరన్ ప్రజల చేతివృత్తిదారుల వాణిజ్యపుగుట్టు. ప్రపంచంలో ఎక్కడా కనబడని ఈ విలక్షణ వస్తువు తయారీ అంతరించిపోతూఉంటే దానిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నిస్తోంది.

లోహపట్టం ఒకచేతిదు మలపురం కత్తి చూస్తూ ప్రేక్షకులు కనుబొమ్మలు పైకెత్తి ఆశ్చర్యచకితులవుతున్నారు. ఎంతకిస్తాడు అని ప్రతి వ్యక్తి అడగడంతో పెవిలియన్ అధికారులు విసుగెత్తి అమ్మివేయవలసి వచ్చింది. వారతో అలిసి హారం. అందంగా దాందినీ దీపాలతో అలంకరించిన ఫాన్సు వేడి రొట్టెలా చెల్లిపోతున్నాయి. కెల్ట్రాన్‌వారు అనేక కొత్త వస్తువులు ప్రదర్శించారు. పిటిఐ వార్తాస్కాన్, ఉపగ్రహాల సుండి వాటికి డైరక్ట్ రిసెప్షన్ సిస్టమ్ ప్రదర్శించారు. భారత దేశంలో అతి తక్కువ ఖరీదులో రు. 7,100కి కెల్ట్రాన్ తయారు చేసిన రంగుల టి.వి. ప్రత్యేకాకర్షణ. ప్రదర్శన కొచ్చిన ప్రేక్షకులకు కేరళ పర్యాటన అభివృద్ధి కార్పొరేషన్ గరమ్ గరమ్ పదార్థాలు తయారుచేసే రెస్టారెంటు నడుపుతోంది.

సెంట్రల్ అమెరికా పరిణామాలు: విబంధ రాజ్యాల హెచ్చరిక

న్యూయార్క్, నవంబరు 21: సెంట్రల్ అమెరికాలో జరుగుతున్న పరిణామాలు ముఖ్యంగా నికరాగ్వాపై సైనిక చర్యలు మరింత ప్రాంతీయ యుద్ధం పొగవచ్చని విబంధ ఉద్యమం హెచ్చరించింది. ఇలాంటి శత్రుచర్యలు నివారింపులు మానాలని కోరింది.

74 మంది సభ్యులుగల సమన్వయ విభాగం ఆ ప్రాంతపు సమస్యలు రాజకీయ పద్ధతులలోనే పరిష్కారం కావాలని నూచించింది. కొంటాడోరా మార్గానికి మద్దతు ప్రకటించింది. శ్రీ రాజీవ్‌గాంధీ సెంట్రల్ అమెరికాలో ఉద్రిక్తతల వ్యాప్తి పట్ల ఆందోళన వ్యక్తం చేసినందుకు హర్షం ప్రకటించింది.

విబంధ ఉద్యమానికి భారత్ కట్టుబడి వుంటుందని శ్రీ రాజీవ్ గాంధి పంపిన సందేశాన్ని రాయబారి శ్రీ నటరాజ కవ్డన్ చదివారు. 90 ని. సేపు జరిగిన ఈ సమావేశంలో నికరాగ్వా రాయబారి శ్రీ చోమోరోమో మాట్లాడుతూ నికరాగ్వాపై సైనిక దాడికి తగిన సన్నాహాలు అమెరికా చేస్తోందని ఆరోపించారు. కొంటడోరా పద్దతిలో అమెరికా చేయించిన దిలదిన మార్పుల ఉద్దేశం సెంట్రల్ అమెరికాలో అమెరికా సైనిక ఉనికిని బలపరచి తుదకు, నికరాగ్వాను దురాయుధం గావించడమేనని స్పష్టం చేశారు.

విబంధ దేశాలు ప్రతికిది వర్గాన్ని తమ దేశానికి పంపి నిజ పరిస్థితులు తెలుసుకోవడాన్ని చెప్పారు. విబంధ ఉద్యమ చైర్మన్ శ్రీ రాజీవ్ గాంధి చేసిన ప్రకటన ఫలితంగా ఈ బృందానికి అత్యవసర సమావేశం జరిగింది. అయితే సమావేశ విడుదల చేసిన ప్రకటనలో అమెరికా పేరులేదు. ఆ ప్రాంతంలో పరిణామాలకు బృందం ఆందోళన వెల్లడించింది, పరిస్థితి అధ్వాన్న మయిందని పేర్కొన్నది. సమితి ప్రణాళికాకు సూచనలకు అన్ని రాజ్యాలు కట్టుబడి వుండాలని నొక్కి చెప్పింది.

నికరాగ్వాలో అస్థిరత సృష్టించి నేరుగా సైనిక దోస్కానికి దిగాలని ప్రణాళికలు జరుగుతున్నవని విబంధ రాజ్యాల విదేశాంగ మంత్రులు వెలిబుచ్చిన భయాందోళనలను ఈ ప్రకటన ప్రస్తావించింది నికరాగ్వాకు విబంధ ఉద్యమం సంపూర్ణ మద్దతు పూడగలదని తెలిపింది.

ఏకాంత ధ్యానంలో శ్రీమతి గాంధీ ఆసక్తి

బొంబాయి, నవంబరు 21: ప్రకృతి సౌందర్యానికి శ్రీమతి ఇందిరా గాంధి ముగ్ధులయ్యేవారు. ఏకాంతంగా ఏ కొండలోనల్లనో ధ్యానిస్తూ కూర్చోడం ఆమెకెంతో ఇష్టం. పుస్తకాలు చదువుకొంటూ, రామకొంటూ ధ్యానంచేస్తూ పీఠ రాగిజిలా ఆమె జీవితాన్ని గడపాలని ఆమెకు మనసులో ఉండేది.

"నాకు ఆడంబరంఅంటే పరిపడదు. అధీన దేవతను పుట్టుముట్టి కొలిచేలా జనకండటం ఇష్టంలేదు. అందరూనన్నాది లేనే దాటు ఒక్కరైనే హాయిగా ఉంటాను" అని జైన మతదార్యుడు గురుదేవ్ చిత్రపాసుకి తాను అవిభక్త కాంగ్రెసుకి ప్రేమిదెంటూ ఉన్నప్పుడు ఒక లేఖ రాస్తూ ఆమె మనోభావాలు వ్యక్తపరిచారు.

గురుదేవ్ మెక్సికోలో ధ్యాన శిబిరం ఏర్పాటు చేశారు రమ్మని శ్రీమతి గాంధీకి ఆహ్వానం పంపారు. దానికి జవాబు రాస్తూ గురుదేవుడి సూచనకు ఆనందిస్తున్నానని వాస్తవానికి ధన్యం చేసుకోవడం అవసరమని మరియు తెలుసుకున్నని, అయినా ఊపిరి పీల్చుకోడానికి కూడా పిల్లలు పని దూరదూరంలో ఇరుక్కుపోయానని తెలిపారు.

ఇందిరాజీకి నిశ్శబ్దం తీరుబాటు ఉండదు, ఎంతపని ఉన్నా తీరుబాటు చేసికొని స్నేహితులకు ఉత్తరాలు రాస్తూ ఉండేవారు. సృష్టి దగర నుంచి ఆమె అద్వితీయం, వరకు చర్చిస్తూ ఉండేవారని గురుదేవ్ అన్నారు.

అలీన రాజ్యాల ఆలోచనలగా పేరు తెచ్చుకున్న ఇందిరాజీ ఒకసారి గురుదేవ్‌కు ఉత్తరం రాస్తూ "నాకు రాయాలనే ఉంది. ఎందుకో నిగ్గుపడుతూ ఉంటానని అన్నారట.

ఆమె ప్రకృతి సౌందర్యం తీక్షణంగా గమనించడమని చెప్పేటందుకు ఉదాహరణగా ఆమె ఒకసారి కాదు అనేకసార్లు ఆమె లోచనలు ఉండవని రాశారు.

విదేశాలలో భారతదేశాన్ని గూర్చి ఎన్నో అపోహలు ఉన్నాయని వాటిని తొలగించడానికి ప్రయత్నించాలని ఆమె ఒక ఉత్తరంలో పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి రాగద్వేషాలకు లేని పాషాణి అని చాలా మంది అనుకొంటారు కాని ఆమె మనసు వెన్నపూస. షేరోడ్ గాంధి బోయినప్పుడు ఆమె కిల్లలు భనిజ్‌ను గూర్చి బెంగపడుతూ ఉండేవారు. సంజయ్ ఏ పని లేకుండా ఇంటిలో ఎక్కువ కాలం గడపడం వల్ల అతను పాడవుతాడని ఆమె భయపడుతూ ఉండేవారని గురుదేవ్ అన్నారు.

ఆత్మీయులు పూర్తయి మూడు నెలలు దాటినా హాస్టలు వసతి సున్నా

అనంతపురం, నవంబర్ 21: కాలేజీల్లో అడ్మిషన్లు పూర్తి అయి విద్యార్థులు హాస్టలు సీట్లకు దరఖాస్తు పెట్టి దాదాపు మూడున్నర నెలలు కావస్తున్నా హాస్టల్ సీట్లను యింత వరకు ప్రకటించక పోవడం చూస్తే సాంకేతిక సంక్షేమ అధికారులు కిమ్మకు వీరెత్తినట్లు అందిందారి అసమర్థతకు లేక ప్రభుత్వం మొండి కార్యాచరణమనే. ఇది విద్యార్థి లోకం అంతా గర్హించదగ్గ విషయమని స్థానిక రాడికల్ విద్యార్థి సంఘం విమర్శించింది.

ఈ పారి సంక్షేమ అసలే లేదు. అందువలన తల్లిదండ్రులకు విద్యార్థులను విడిచి వుండడం కష్టంగా ఉంది. ఈ తరుణంలో సకాలంలో హాస్టల్ సీట్లు ఇవ్వనందువలనే విద్యార్థులు కష్టాలకు గురి కావలసి వస్తుంది. అందువల్ల ప్రభుత్వం దరఖాస్తు పంపిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించవలసిందని వారు కోరుతున్నారు.

స్వామియే శరణం

ఇచ్ఛాపురపు రామచంద్రం

23 యోగి నయిన నేను — వివిధ రంగాలలో ప్రముఖులను వశపర్చుకోవడంతో పాటు... మరోక పని కూడా చేయవలసివస్తుంది. ఈ దేశంలో దినదినానికీ చెడుతున్న ఆర్థిక వ్యవస్థనీ పెట్టుబడిదారీ విధానాన్నీ ఎదుర్కొనుటకు వివిధ రంగాలలో కార్మికులు క్రమబద్ధం అవుతున్నారు. సంఘాలు... ఊపిరి పోసుకుంటున్నాయి. కార్మికులలాగే మనమూ సుశిక్షితమూ క్రమబద్ధమూ అవేం వ్యక్తిగా చేయలేనిది — సమిష్టిగా సాధించ వచ్చు. మన దేశములో ఎందరో సన్యాసులున్నారు.... స్వాములున్నారు... బాబాలు... యోగులు... ఋషులు... మహర్షులు... బ్రహ్మచారులు... ఎందరో వున్నారు. ఎటొచ్చీ వీరందరూ చెల్లాచెదురుగా... ఒకరితో ఒకరికి కనీసం పరిచయమైనా లేకుండా చెట్టుకొకరు, పుట్టకొకరు.— అన్న తీరులో ఉన్నారు, వీరినందరినీ సంధాని పరిచే కార్యక్రమము చేపట్టాను. దాని ఫలితమే— నా కన్నుల కింపుగా ఎదుటగా భారత దేశపు ప్రతి రాష్ట్రానికీ ప్రాతినిధ్యం వహిస్తూ యీ సమావేశానికి విచ్చేసిన మీరందరూ! దీనికి కొంత క్రమ దమాదుల నెదుర్కోవలసి వచ్చినా... కాలహరణమయినా... యీనాడు... దేశములోని, మన భగవంతుని దూతలందరూ ఒక త్రాటిమీదకు రాగలిగారని సగర్వంగానూ సంతృప్తిగానూ చెప్పగలుగుతున్నాను. మన నిర్ణయాలు... కార్య కలాపాలు... దేశంలోని మన సభ్యులందరికీ మూడు రోజులకంటె తక్కువ వ్యవధిలోనే చేరి పోతాయి.

మిత్రులారా! మన సంఘంలో సభ్యుల సంఖ్య యిరవయి లక్షలు— యింత వరకూ అందిన సమాచారాన్ని బట్టి, మనలో వివిధ స్థాయిలున్నాయి.... స్వామి... సన్యాసి... బాబా... యోగి... ఋషి... మహర్షి... అలాగ. అంతేకాక... తాంత్రికులూ, మాంత్రికులూ, జ్యోతిశ్శాస్త్రజ్ఞులూ... హస్తసాముద్రికులూ వీరిని కూడా సాధ్యమయినంత వరకూ మన సంఘములో చేర్చుకున్నాం. ఎందుకంటే — ప్రజాస్వామ్యములో వాసికంటె రాశికే బలమెక్కువ. అదీగాక... తంత్రమూ— మంత్రమూ, జ్యోతిషమూ, హస్తసాముద్రికమూ — యివి స్వాముల నుంచీ బాబాల నుంచీ జనం ఆశిస్తున్నారు.

వాస్తవానికి— మన జాతి బలం అపారమూ, అనూహ్యమూ. ఢిల్లీకి రాజయినా తల్లికి కొడుకేఅన్న స్థామెత ఎంత నిజమోకాని— ఢిల్లీకి కాదు.— దేశానికే అధ్యక్షుడైనా [illegible] అన్నది చాలా నిజం. ప్రధాన [illegible] ముఖ్యమంత్రులే [illegible]

ఆకర్షణీయమైన బహుమతులను గెలుచుకోండి

మొదటి బహుమతి
యెజ్డి మోటారు సైకిల్ లేక రూ. 14000/- వగదు
రెండవ బహుమతి
కలర్ టి.వి. లేక రూ. 9500/- వగదు
మూడవ బహుమతి
● 3 స్పీడ్ గ్రైండర్/జ్యూస్ రికార్డర్ రూ. 500/- కు రియాయితీ ధరపై
● 2 స్పీడ్ మిక్సర్/గ్రైండర్ రూ. 325/- కు రియాయితీ ధరపై లేక టూ-ఇన్-వన్ రియాయితీ ధరపై రూ. 900/- కు
● టూ బ్యాండ్ ట్రాంజిస్టర్ రూ. 325/- కు రియాయితీ ధరపై

క్రింద యిచ్చిన 3 లైనులలో 12 నుంచి 20 వరకు అంకెలను ఉపయోగిస్తూ వాటి మొత్తం 48 వచ్చేటట్టుగా (నిలువుగా, అడ్డంగా, బహుళాగా) చేయవలసింది.

పదమూడు వర్జెనిమిది పరిహారు
ఇరవై పదహారు పన్నెండు
పరిహారు పన్నెండు పండ్రెండు

మీరు చేయవలసింది ఏమిటి—
3 లైనులలో 13 నుంచి 21 వరకు అంకెలను ఉపయోగిస్తూ వాటి మొత్తం 54 వచ్చేటట్టుగా (ఒక అంకెను ఒకే సారి వాడాలి) చేయాలి.

పెల్లు కాగితం మీద ఎంట్రీలను వ్రాసి 15 రోజులలోగా పంపాలి. విజేతలకు పోస్టు ద్వారా తెలియచేయబడును. న్యాయమూర్తుల నిర్ణయం అంతిమమైనది. ఢిల్లీ అధికారానికి లోబడి ఉంటుంది.

SHALIMAR TRADERS (Tel.)
POST BOX NO. 9431, DELHI-110051

ఈతరం
డిసెంబర్ 3 న విడుదల!

ఈతరం
రాజకీయ వార పత్రిక

Phone : 227269
స్వతంత్ర పబ్లికేషన్స్
6-3-1099/2 రాజ్‌భవన్ రోడ్
సోమాజిగూడ
హైదరాబాద్-500 482

కళ్యాణి పత్రిక
ప్రకటనదారులకు మంచి అవకాశం

రోజు రోజుకు సాంఘిక వ్యవస్థ, వివాహ తీరుతెన్నులు మారుతున్నవి. మారుతున్న ధోరణులకు అనుగుణంగా వివాహ సంబంధాల కర్చు తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, త్రిప్పట, వ్యయం అధికమవుచున్నవి.

వధూవరుల సమాచారము పత్రిక ద్వారా అందజేసుకోవడం వల్ల కాంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. ఉద్ధృష్టితోనే ఆంధ్ర పత్రిక (దినపత్రిక) లో వధువరులను గూర్చిన ఒక ప్రకటనల వేదికను ప్రచురిస్తున్నాము. మామూలుగా అయ్యేఖర్చులపైనెలకు 60% రాయితీతో అంటే మామూలు సంస్థప్రకటనలకు లైనుకు రు 8/- బ ఖర్చుకు బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున చెల్లిస్తే చాలు (లైనులోగుమూడు 15-16 అక్షరములు ప్రమాణములవు)

నాలుగు లైన్లకు తక్కువ లేకుండా ప్రకటన వుండాలి.

విశ్వ ప్రకటన విషయము + చెల్లింపును మనీ ఆర్డరు/డ్రాఫ్ట్ ద్వారా జతపరచి (చెక్ నంబరు కోరు కెరు అదనంగా రు 5/- బ చెల్లించాలి.)

ఆంధ్రపత్రిక
గాంధీనగరం, విజయవాడ-3
లేదా
బషీర్‌బాగ్, హైదరాబాద్-29 కు పంపవచ్చును.

29న ఎన్టీఆర్ ఫాన్స్ బహిరంగ సభ

హైదరాబాదు, నవంబరు 21: శ్రీ ఎన్.టి.రామారావు నటించి, అద్భుత విజయం సాధించిన కాలజ్ఞాన విరాచిత "శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర" చిత్రం విడుదల సందర్భంగా అఖిల భారత ఎన్.టి.ఆర్. ఫాన్స్ అసోసియేషన్ ఈ నెల 29న నిజాంపేటలోని అంజలి థియేటర్ వద్ద బహిరంగ సభ జరుపుతోంది.

ఎన్.టి.ఆర్. ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర టూరిజం శాఖామంత్రి శ్రీ శ్రీపతి రాజేశ్వర్ ఈ సభకు అధ్యక్షత వహిస్తారు.

కేరళ స్టేట్ లాటరీస్

No. Pub. 208/Results/14/DSL Dt. 14-11-1984

తేది 14-11-84 న హుజూర్‌రోడ్ పరిషత్ హాల్, మహారాజా మెన్, పథనంతిట్టా జిల్లాలో జరిగిన 208 వ డ్రా ఫలితాలు:

1 వ బహుమతి	T	U	W	X	Y
రు. 7,00,000					261111
కన్సోలేషన్					
రు. 1000	261111	261111	261111	261111	...
2 వ బహుమతి					
రు. 50,000				303289	
3 వ బహుమతి					
రు. 10,000	352006	362369	400959	435177	509129
4 వ బహుమతి	304952	462420	223768	249765	503813
రు. 1,000	398514	335201	115651	206078	365714
	218579	524511	156931	147399	332473
	507178	370723	170565	192399	548454
	426971	585427	330843	233953	419352
5 వ బహుమతి	110254	374224	511441	173101	376315
రు. 500	237774	478902	446476	526144	112017
	530596	458607	265369	242299	357367
	580137	162975	108273	253989	529298
	222598	271043	553345	334300	153668
	282629	561892	390435	408958	262224
	388391	395151	398122	177995	499333
	574106	508876	496441	115409	307467
	423414	450719	252989	123360	384011
	218100	461991	492501	257037	558860

అరవ బహుమతి రు. 100 వంతున మొదటి బహుమతి చివర గల మూడు అంకెలు 111 లో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

ఏడవ బహుమతి రు. 50 వంతున 2 వ బహుమతి చివరి గల మూడు సంఖ్యలు 289 లో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

8 వ బహుమతి రు. 10 వంతున చివరి రెండు సంఖ్యలు 87 అంతమగు అన్ని టిక్కెట్లకు అన్ని సీరీస్‌లలో.

9 వ బహుమతి రు. 5 వంతున చివరి సంఖ్యలు 78 మరియు 72 లో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లకు.

బహుమతి విజేతలు, గెలుపొందిన టిక్కెట్ల వెనుకవైపున తమ సంతకం చేసి లేదా వేలిముద్ర వేసి, పూర్తి పేరు, అడ్రసు వ్రాయవలెను. గెలుపొందిన టిక్కెట్లను డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్, తిరువేంద్రంవారికి దాఖలుపరచవలెను. మొదటి బహుమతి విజేత తనవి పాస్‌పోర్టు సైజు ఫోటోలు రెండింటిని దాఖలుపర్చవలెను. రు. 1000, రు. 500, రు. 100, రు. 50, రు. 10, రు. గెలుపొందిన ఢిల్లీ పరిసర ప్రాంతములు వారికి బహుమతి మొత్తము లాటరీ ఆఫీసర్ (కేరళ), న్యూఢిల్లీ వారు చెల్లించెదరు. రు. 10, రు. 5 బహుమతి గెలుపొందిన బెంగుళూరు పరిసర ప్రాంతం వారికి లాటరీ ఆఫీసరు (కేరళ) బెంగుళూరు వారు చెల్లించెదరు. రు. 10, రు. 5 బహుమతి గెలుపొందిన టిక్కెట్లను సేకరించి కలెక్షను చార్జీలు రు.0-50 పైసలు మినహాయించుకుని బహుమతి మొత్తం చెల్లించడానికి ఏజెంట్లకు కూడా అనుమతించబడి ఉన్నారు. పలితాలు ప్రకటనలో ఎంతో శ్రద్ధ తైకొనబడినది. అయినప్పటికీ కేరళ ప్రభుత్వ గెజెట్‌లో తమ నెంబర్లు సరిపోల్చుకొనవలెను.

గరిష్ట సంఖ్యలో టిక్కెట్లు అమ్మినందుకు ఏజెంట్ల బహుమతికి అర్హులైన ఏజెంట్లు 1) సి. విద్యాధరన్, మంజులా బేకరీ, జెట్టిరోడ్, అలెప్పీ రు.2000. 2) ఎం. మహమద్‌ఖాన్ అండ్ బ్రదర్స్, లక్కీ సెంటర్, ఈస్ట్ పోర్టు, తిరువేంద్రం రు. 1000. 3ఎ) జి. సుబ్రమణ్, సరస్వతి ఇల్లమ్, మలయప్పన్ నగర్, తిరువల్ల రు. 1000. 3బి) మె. పి.ఎం. అబెప్పకో, స్టేట్ లాటరీ డిస్ట్రిబ్యూటర్స్, హంపన్‌కట్ట, మంగుళూరు — రు. 1000. 4) వి. కె. మహమద్, పీకే ఏజన్సీస్, ఎస్.ఎం. రోడ్, కన్నూర్-1 — రు. 500. 5) ఎస్.ఎం.హుసేన్, C/o.మణి లక్కీ సెంటర్, మీనాక్షిపురం, నాగర్‌కోయిల్, కె.కె. జిల్లా — రు. 500. 6) ఎస్.ఎస్. మణియన్, హౌస్ ఆఫ్ లాటరీస్, 13/253, జి.పి. రోడ్, పాల్ఘాట్ — రు. 250. 7) మహాలక్ష్మి హోల్, నెం.3, మెజిస్టిక్ టాకీసు ఎదుట, బెంగుళూరు-9 — రు.250. 8) జి. ఎస్. వాటియు, * లాటరీ లక్కీ సెంటర్, న్యూగుజరాత్ కాటన్ మిల్ ఎదుట అహమదాబాద్-10 రు. 200 9) డి. ఎస్. వెంకటనారాయణరెడ్డి, బ్లాక్ మర్చంట్, దేవతాహోల్, దొడ్డపేట కోలార్. రు. 200

మా తదుపరి డ్రా వచ్చేవారంలో. మరల మీ అదృష్టం పరీక్షించండి.

209 వ డ్రా తేది 23-11-84
మొదటి బహుమతి రూ. 7 లక్షలు.
టిక్కెట్లు A, B, C, D & E సీరీస్‌లు.
టిక్కెట్టు వెల రూ. 2 మాత్రం.

Grams : 'KERLOT' Phone : 65230/65193/63448

కె. మాధవన్ పిళ్లయ్,
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్,
వికాస్ భవన్, తిరువేంద్రం-695033.

ఆంధ్రపత్రిక

ఇంజను (ఆర్ & బి) మరి ...

టెండర్లు దిపార్టుమెంటు వారి టెండరు షెడ్యూళ్ళలోనే దాఖలుపర్చవలెను. వీటి నేసిన తరువు మీద "మినహాయింపు" పేరును స్పష్టంగా వ్రాయవలెను. ప్రతి పని చేయుని స్థానం యొక్క టెండరు షెడ్యూలు ఖరీదు రూ. 16/- టెండరు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పొందగోరే టెండరుదార్లు టెండరు షెడ్యూళ్ళ సరఫరా కొరకు వేరుగా దరఖాస్తు పెట్టుకొని దానితోపాటు తమ చిరునామా. తగినన్ని అదనపు స్టాంపులు అంటించిన 250X40 సెం.మీల కవరును జత పర్చి పంపవలెను.

పోస్టు ద్వారా పంపబడిన టెండరు షెడ్యూళ్ళు రద్దయిపోయినను, లేదా నష్టం కల్గినను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) మెకానికల్ డివిజన్ హైదరాబాద్ వారు ఏ విధమైన బాధ్యత వహించరు.

టెండరు షెడ్యూళ్ళ ఖరీదును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) మెకానికల్ డివిజన్, హైదరాబాదు కూకటిపల్లి వారి పేర్న డిమాండ్ డ్రాఫ్టు రూపంగా చెల్లింపవలెను. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు ఏట్టి పరిస్థితులయందును తిరిగి యివ్వబడదు.

టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తులు అందుకోబడు ఆఖరు తేదీ. 5-12-84 టెండరు షెడ్యూళ్ళను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్ & బి మెకానికల్ డివిజన్ హైదరాబాద్ వారి కార్యాలయ నుండి పొందవచ్చును.

5-12-84నాడు లేదా అంతకుముందుగా అందుకోబడిన చెల్లుబాటైన దరఖాస్తులకు 8-12-84 నుండి 11-12-84నాటి వరకు ఆఫీసు వేళలలో టెండరు షెడ్యూళ్ళు జారీ చేయబడును.

మినహాయింపు యొక్క పూర్తి వివరాలు టెండరు షెడ్యూళ్ళలో యివ్వబడినవి.

అనర్హులు టెండరుదారులు తమ టెండరు విలువలో 25% సొమ్మును ధరావత్తు సొమ్ము క్రింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్ & బి మెకానికల్ డివిజన్ హైదరాబాద్ వారి పేర్న హైదరాబాద్‌నందు చెల్లింపబడునట్లు ఏదేని షెడ్యూళ్ళ బ్యాంకు మీద డిమాండు డ్రాఫ్టు రూపంగా ప్రతి టెండరుతోపాటు పంపవలెను. ప్రతి టెండరునకు విడివిడిగా డిమాండ్ డ్రాఫ్టులు దాఖలు పర్చవలెను.

అనర్హులు టెండరుదారులు యిందుకు సంబంధించిన డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్ & బి, మెకానికల్ సబ్ డివిజన్ నం. I&II. మరియు హైదరాబాద్ వారిని. లేదా ఆయా స్థలములవద్దగల మెకానికల్ సెక్షన్ ఆఫీసర్లను సంప్రదించి. మినహాయింపు తగిన చేసికొనవచ్చును.

టెండరు షెడ్యూళ్ళకు వంపు దరఖాస్తుల మీద మరియు టెండరు షెడ్యూళ్ళల కవరు మీదను మినహాయింపు యొక్క క్రమ సంఖ్య మరియు పేరు సూర్గం స్పష్టంగా వ్రాయబడియుండవలెను.

తిన్నది. రైల్వే శాఖవారు గూడూరు, రేణిగుంట మార్గాన్ని గడువు లేదీకన్నా ముందుగానే మరమ్మత్తు చేశారు. సూళ్ళూరుపేట, గూడూరు మార్గం బాగుపడేందుకు మరికొన్ని రోజులు పట్టవచ్చు. అంతదాకా దేశంలోని అతిముఖ్యమయిన రైలు మార్గాలలో ఒకటి చెడిపోవటం వలన వర్ణించటానికి వీలుకాని ఇబ్బందులు కలుగుతూ ఉంటాయి. రోడ్డు చెడిపోవటంచేత లారీలు, బస్సుల రాకపోకలకి ఆటంకాలు కలుగుతున్నాయి. రోడ్డుమరమ్మత్తు కార్యక్రమాలు సయితం త్వరలోనే పూర్తి కాగలవని ఆశించాలి. కేంద్ర ప్రభుత్వంవారు సహాయ కార్యక్రమానికి రు. 7 కోట్లు వెంటనే ఇస్తామంటే రాష్ట్ర ప్రభుత్వంవారు రు. 5 కోట్లు ఇస్తామన్నారు. కాని, కనీసం రు. 28 కోట్లు కావాలని రాష్ట్ర ప్రభుత్వంవారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కలెక్టరుల నివేదికలు కూడా నష్టాలు అత్యధికంగా ఉన్నట్లే తెలుపుతున్నాయి. కేంద్ర బృందం ఒకటి బాధిత ప్రాంతాలని పర్యటించటానికి వచ్చింది. ఈ బృందం వెనక్కి తిరిగి వెళ్ళిపోయిన పిదప అదనంగా ఎంత ఆర్థిక సహాయం లభిస్తుందో తెలియగలదు. బృందానికి చెందినవారు తమ సిఫారసులని ఉదార దృష్టితో చెయ్యగలరని ఆశించాలి. తీరాంధ్ర ప్రదేశానికి తరచు తుఫాను దెబ్బతగులుతోంది. ప్రకృతి బీభత్సాన్ని అపలేకపోయినప్పటికీ ఇటువంటి విపత్తులు సంభవించినప్పుడు రవాణా ఇంత కుంటుపడిపోకుండా ఉండేట్లు చెయ్యతగిన ఏర్పాట్లు ఏవయినా ఉన్నాయేమో నిపుణులు పరిశీలించి చూడాలి.

నామినేషనుల హడావిడి

లోక సభ ఎన్నికలకి నామినేషనుల హడావిడి మొదలయింది. ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ తమ నియోజకవర్గంలో తమ నామినేషను కాగితాలు దాఖలు చేసుకునేందుకు సుల్తాన్‌పూర్ వెళ్లారు. అక్కడ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన పార్టీవారి అభ్యర్థుల జాబితా చాలా వరకు సిద్ధంగానేఉన్నట్లు చెప్పబడుతోంది. కాంగ్రెసు (ఐ)వారు కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఆ రాజకీయ పక్షంలో నాయకత్వం విషయంలో పేచీలు ఏవీలేవు; అందుచేత అభ్యర్థుల ఎంపిక వగయిరాలు మొత్తం మీద సాఫీగానే జరిగిపోవాలి. శ్రీమతి ఇందిరా గాంధీలేరు కాబట్టి శ్రీ రాజీవ్ గాంధీ తమకి తోచిన మార్పులు కొన్ని చేసినా ఆశ్చర్యం లేదుకాని కాంగ్రెసు (ఐ) వారి జాబితా శీఘ్రంగా సిద్ధంకావచ్చు. ప్రతిపక్షాల పరిస్థితి వేరేగా ఉంది. సీట్ల సర్దుబాటు విషయంలో కీచులాటలు ఎక్కువగానే ఉన్నట్లు తోస్తుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో శ్రీ రామారావునీ, ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో శ్రీ చరణ సింగ్‌నీ మినహాయించినట్లయితే కొంచెం ఘనంగా స్థానాలు గెలుచుకోగలిగిన ప్రతిపక్ష నాయకులు లేనట్లే భావించాలి. భారతీయ జనతా పార్టీవారు ఉత్తరాదిన శ్రీ సింగ్‌నీ దక్షిణాదిన శ్రీ రామారావునీ సహాయం కోసం అర్థించటం ఈ యదార్థాన్ని నిరూపిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో నలభయి రెండు లోక సభ స్థానాలు ఉంటే వీటిలో పదికన్నా కొంచెం తక్కువగా శ్రీ రామారావు ప్రతిపక్షాలుగా పిలువబడే వాటికి వదులుకోవచ్చు. శ్రీ చరణసింగ్ పలుకుబడి మూడు నాలుగు హిందీరాష్ట్రాలలో విస్తరించి ఉన్నట్లు చెప్పబడుతూ ఉంటుంది. అయితే, ఇక్కడ ఆయన పార్టీ ప్రధానమయినది కాదు. కాంగ్రెసు (ఐ) పార్టీ తరువాతనే ఇక్కడ ఎవరినయినా చెప్పుకోవాలి. ప్రతిపక్షాల వోటులు చీలిపోతే శ్రీ రాజీవ్ గాంధీ పార్టీకే మేలు చేకూరగలదు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం తరువాత కాంగ్రెసు(ఐ)కే చెప్పుకోతగిన బలం ఉంది. ఒకప్పుడు ఈ రాజకీయ పక్షంతో స్నేహంగా ఉండేవారు తెలుగుదేశం వయిపుకి మారుతున్నారనుకోవాలి. కాంగ్రెసు (ఐ)తో స్నేహంగా లేనివారు తెలుగుదేశంతో సన్నిహితంగా ఉండటంలో వింతలేదు. రాష్ట్రంలో భా. జ. పా. వారు తెలుగుదేశం వారితో ఒప్పందం కుదుర్చుకున్నంత తేలికగా కమ్యూనిస్టుపార్టీలవారు కుదుర్చుకోలేకపోతున్నారనిపిస్తుంది.

వృద్ధ నాయకులు-రాజకీయాలు

లోక్‌దళ్ నాయకులైన చరణ్‌సింగ్‌గారు జగజ్జీవన్ సింగ్ పూరులో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ సోషలిజం, కమ్యూనిజం రెండూ ఒకటేనని అవి మన దేశానికి పనికిరావని, నెహ్రూ, ఇందిరాగాంధీలు సోషలిజం అంటూ దేశాన్ని దాగుచేసింది ఏమీలేదని వీరలూ, ధనికుల్లో అంతరం ఇంకా పెరిగిపోతుందనీ, ఆ అంతరాన్ని తీసివేయాలంటే గాంధేయ మార్గంలోనే కుదురుతుందనీ అన్నారు.

ఇంతేగాక రష్యా, తూర్పు యూరపులోని సోషలిస్టు రాజ్యాలు మోరంగా విఫలమయ్యాయనీ, పైగా రష్యా నేటికీ అమెరికా నుండి గోధుమలు దిగుమతి చేసుకుంటుందనీ, రష్యాలో పెద్ద పెద్ద సహకార వ్యవసాయ క్షేత్రాలు యున్నాయనీ, అమెరికా కంటే రష్యాలోని వ్యవసాయ భూముల విస్తీర్ణమే హెచ్చని కూడా సెలవిచ్చారు: ఇదివరకే పేర్కొంటి అంతటితో వూరుకోలేదు. చిన్న కమతాల్లోనే పంటలు బాగా పండుతాయని కూడా గొప్ప రహస్యాన్ని బయటపెట్టారు.

ఇదంతా చూస్తే ఎప్పుడో 50, 60 సంవత్సరాలకు పూర్వం ఏర్పరచుకొన్న దావాలేగాని, ప్రపంచ పరిణామగానీ, రష్యా, అమెరికాల్లో పంటలు లెక్కలుగానీ లోతుగా ఆలోచించనే లేదు. వీరిది ఎంతసేపటికీ ఆ పాతపాటేగాని ముందుచూపు లేదు: మార్చుకొనే దృష్టి అంతకంటే లేదు.

నెహ్రూ రష్యాకు అనుకూలమన్నభావమే ఉత్తర భారతంలోని ముఖ్యమైన పూర్వపు జనసంఘము నుండి అనేక పరివర్తనలు చెందిన నేటి భారతీయ జనతా పార్టీల వరకు సాగుతూనే వుంది. అదే నెహ్రూ కుటుంబం మీద ఉత్తరదేశంలోని పార్టీలన్నింటికీ వ్యతిరేకానికి కారణం! దీనికొక పుదాహరణ చూడండి. అటల్ బిహారీ వాజపేయీ ఆ పార్టీలో ప్రముఖుడన్న సంగతి అందరికీ తెలిసిందే. జనతా పార్టీ గెలిచి భారత ప్రభుత్వంలో విదేశాంగ మంత్రి హోదాలో రష్యా వెళ్లి వచ్చినాక రష్యా అభివృద్ధిని కండ్లారా చూచాడు గాని. లోగడ రోజూ రష్యాను తిట్టిపోసే తానే, ఇక్కడ మీటింగుల్లో రష్యాను పొగడ సాగారు. అదిమరీ ఆర్. యస్. యస్. వగైరాలు ఇదేమిటి ఇట్లా పొగడటం అని పోయి వాజపేయీ మీద విరుచుకుపడ్డారు. కాదు, రష్యాలో నిజంగా చాలా అభివృద్ధి జరిగింది దాన్ని ఎవడూ కాదంటానికి వీల్లేదని సమాధానం చెప్పారు.

రష్యాలోను, అమెరికాలోనూ కూడా చిన్న కమతాలు లేవు అన్న విషయం మన చరణసింగ్ గారికి అలోచనకు ఎందుకురాలేదోమరి! మరి మనదేశం చిన్న కమతాలలోనే వుండిగా వందల సంవత్సరాల నుండీ అమెరికాలో వెయ్యి యకరాలకు తక్కువ వుంటే గిట్టదని వ్యవసాయం చేయడు. 30. 40 వేల యకరాలు ఆసాములూ వున్నారు అమెరికాలో. అందుకే వారు ప్రపంచానికి పంటలూ, మాంసాదులను వగైరాలు ఎగుమతి చేస్తున్నారు. నిజానికి రష్యాలో భూములు అమెరికాతో పోలిస్తే ఎందుకూ పనికిరావు ఒక్క మాటలో చెప్పాలంటే!

అయినప్పటికీ అలాంటి సారవంతం కాని, 6 మాసాలు మంచుతో కప్పబడి యుండే భూముల్లోనే సంవత్సరానికి గోధుమలు వగైరా ధాన్యాలను 23 కోట్ల టన్నుల వరకూ పండిస్తున్నారు. మనం దెబ్బై కోట్ల జనాభాకు పండించే అన్ని రకాల ధాన్యాలూ 13, 14 కోట్లు. మనకు పన్నెండు మాసాలు వ్యవసాయం చేసుకొనే, మంచు వగైరాల్లేని, జీవనదులతో కూడిన ఒకటో నైదంబరు భూములున్నాయి కూడా.

మనకు 5 గురికి ఒక టన్ను అయితే రష్యాలో మనిషికి టన్ను లెక్కన పండిస్తున్నారు. వాట్ల అన్నీ తింటున్నారా? లేదు. పందులూ, పశువులూ, బాతులూ, కోళ్ళూ, చేపలూ వగైరాలకు తొన్న, మొక్కతొన్న, నత్తలూ, రాగులూ వగైరాలు వేసి మాంసం, పాలు వగైరాలు పొందుతూ వున్నారు.

ఇలాంటివన్నీ పరిశీలించే అనక్తి లేకుండా, పాత చింతకాయపచ్చడి అదేవనిగా నూరినట్లుగానో, పాత చేపునో. గ్రాంపోను ప్లేటునో ఇరవయ్యో శతాబ్దాంతలోకూడా పెట్టి అమాయకులైన ప్రజలను తప్పుదోవ పట్టించటం వుందే యిది క్షమించరాని విషయం.

కేవలం తనకు తెలిసిందే వేదమన్నట్లుగా సిద్ధాంతాలు వల్లించే వారిని, ప్రజలైనా, ముఖ్యంగా చదువూ సంస్కారమున్న మేధావులూ, యువకులూ, వామ పక్షీయులూ అంతా కలిసి రాజకీయ రంగాన్నుండి తప్పించడానికై గట్టి ప్రచారమూ, కృషి చేయటం అవసరం.

—తుమ్మల గోపాలకృష్ణయ్య

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

90వ సర్గ

డబేరేణ న్వయం స్వప్నే స్వప్నైర్మిత్రం మహాత్మనా
దుర్జయం దుర్విషహ్యాంచ సేంద్రైర్సురాసురైః 4

అది కుబేరుడు తనంత తాను కలలో కనుపించి లక్ష్మణునకు ప్రీతి పూర్వకంగా ఇచ్చినది. ఇంద్రునితో సహా సురాసురులందరూ ఎవరైనా దానిని తేరి చూడలేరు పడగొట్టలేరు.

తమోహ్యస్త్ర ధనుష్ శ్రేష్ఠే బాహుభిః పరిమోహనైః
విక్రమ్య మాణే బలవత్ క్రౌంచవాహన కూజతుః 4

ఇసువ దూలాల్లాగ పటిష్టమయిన ఇంద్రజిల్లక్ష్మణ హస్తాల ఆకర్షణ వాటి అంతశ్శక్తికి సాక్ష్యంలాగా ఉంది. అంతలాగు నారి సారించడం ఆనారీధ్వని క్రౌంచ పక్షుల అరుపును తలపించినది.

తథ్యాంతే ధనుషశ్శ్రేష్ఠే సంహితౌ సాయకోత్తమౌ
విక్రమ్యమాణౌ వీరాభ్యాం భృశం జజ్వలతుర్భృశమ్ 56

వారి ధనుస్సులు కూడా అంత తేజస్సు కలవే. అలాటి తేజో విరాజమానమయిన విండ్లయందు వారు సందించిన బాణాలు రెండున్నూ ఆకర్షించగానే సమధిక ప్రభాసమానమ్ములై మిణుగురులను వెదజల్లాయి.

తేజోసయం తావాకాశం ధనుర్భ్యాం విక్షిపత్యుతే
ముక్తేన ముఖిమాహత్య సంనిపేతాం రోక్షసా 51

ఆకర్షాంతము ఆకర్షించి విడిచిన ఆ అస్త్రాలు రెండున్నూ విండ్లనుండి మహా వేగముతో ఎదురెదురుగా వచ్చి ఒకదానిపొకటి తాకి మంటలు క్రక్కుతూ క్రింద పడ్డాయి.

(సశేషం)

దివంగత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆత్మశాంతికై యీ నెల 11వ తేదీన కొప్పూరులో కమలానెహ్రూ మహిళామండలి ఆధ్వర్యాన జరిగిన పేదలకు అన్నదాన కార్యక్రమములో పేదలకు అన్నదానం చేస్తున్న జిల్లా మహిళాకాంగ్రెసు కన్వీనరు శ్రీమతి సింగులూరి రమణాదేవి. ప్రక్కనున్న మహిళామండలి ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎ. ఉమామహేశ్వరి.

విశాఖ కార్మిక సంఘాలు శ్రీ కె.వి. స్వామికి మద్దతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, నవంబరు 21: కాంగ్రెసు పార్టీని సమర్థిస్తున్న 24 కార్మిక సంఘాలు "జాయింటు కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్సు" ఆధ్వర్యాన ఇక్కడ సమావేశం అయి, ప్రస్తుతం విశాఖ పార్లమెంటు సభ్యుడుగా వున్న శ్రీ కొమ్మూరి అప్పల స్వామికి తిరిగి కాంగ్రెసు అభ్యర్థిగా పార్లమెంటుకి ఎన్నిక చేయవలసిందిగా కాంగ్రెస్ అధిష్టాన వర్గాల్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించాడు. కౌన్సిల్ అధ్యక్షుడు, ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ వి. దర్మారావు సభకి అధ్యక్షత వహించారు. ఈ కౌన్సిల్ నాయకత్వాన విశాఖ పార్లమెంటు నియోజక వర్గంలో 15,000 మంది కార్మికులు వున్నారని ఈ సమావేశం తెలియ చేసింది.

శ్రీ స్వామి గుణగణాల్ని ప్రస్తావిస్తూ, శ్రీమతి ఇందిరాగాంధీ 20 సూత్రాలను గ్రామీణ ప్రాంతాలలో అమలు పరచేందుకు శ్రీ స్వామి ప్రశంసనీయంగా కృషి చేసి వున్నవ్యక్తి అని అన్నారు. గ్రామీణ ప్రజానీకం కష్టాల్ని గట్టెక్కించ నిరంతరం సేవలు చేస్తున్న వ్యక్తిఅని. ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెంచుకున్న వ్యక్తి అని. తీర్మానించారు. ఆయన నియోజక వర్గానికి, కాంగ్రెసుని ఈ ప్రాంతములో బలపరచడానికి ఆయన చేసిన అమూల్య సేవల్ని దృష్టిలో వుంచుకొని ఆయనకి తిరిగి కాంగ్రెసు టిక్కెట్టు ఈయవలసిందిగా సభలో తీర్మానించారు.

ఆళ్వార్‌దాస్‌కి వ్యతిరేకత

జిల్లాలో కాంగ్రెసు పార్టీ పతనం అవడానికి మాజీమంత్రి శ్రీ ఎస్. అళ్వార్ దాస్ ప్రధాన కారణం అని ఈ సమావేశం ఏర్పాడు చేసింది. నిజాబ్ మ్యునిసిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెసు ఓడిపోయి. బి. జె. పి. గెలవడానికి కూడా శ్రీ అల్వార్‌దాస్ కారణం అని ఈ సభ భావించింది. శ్రీ దాసు రానున్న పార్లమెంటు ఎన్నికకి తానే కాంగ్రెస్ అభ్యర్థినని ప్రచారం చేసుకుంటున్నట్లు కార్మిక వర్గాలకి తెలిసింది. ఇప్పటి వరకూ శ్రీ దాసు శ్రీమతి ఇందిరా గాంధీ గురించి కాని, ఆమె 20 సూత్రాల పథకం గురించి కాని ఎన్నడూ ప్రస్తావించి వుండలేదు, అని ఈ సభ అభిప్రాయ పడింది. కాంగ్రెసు పార్టీ నిధులు దుర్వినియోగం చేసినందుకు శ్రీ అల్వార్‌దాస్‌పై తమ కౌన్సిలు ఆధ్యక్షుడు శ్రీ ధర్మారావు కోర్టులో కేసువేసినందుకు కౌన్సిలు అయారని అభినందించింది.

విశాఖ జిల్లాలోని రెండవ పార్లమెంటు నియోజకవర్గం (అనకాపల్లి) కాంగ్రెసు అభ్యర్థిగా ఒక యువకుడిని నియమించమని కూడా కాంగ్రెసు అధిష్టాన వర్గాన్ని కోరుతూ సభ తీర్మానించింది.

విశ్వ విద్యాలయం విద్యార్థుల అభ్యర్థన

ఆంధ్ర విశ్వ విద్యాలయంలోని వెనుకబడిన తరగతుల విద్యార్థి సంఘం వారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షునికి ఒక లేఖ రాస్తూ, పార్లమెంటు నియోజక వర్గం కాంగ్రెసు అభ్యర్థిగా యువకుడు, విద్యావేత్తకుడు అయిన వెనకబడిన తరగతులకి చెందిన అభ్యర్థిని నియమించవలసినదిగా అభ్యర్థించారు. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆనందరావు, సైన్సు కాలేజీ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. అప్పలరాజు ఈ లేఖపై సంతకం చేశాడు. పార్లమెంటు నియోజక వర్గంలో వెనుకబడిన తరగతుల జనాభా ఎక్కువగా వుందని వారి లేఖలో తెలియచేశారు.

కళ్లకు గంతలతో మోటార్‌సైకిల్ స్వారీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 21: ప్రముఖ ఇంద్రజాల ప్రదర్శకుడు డా॥ కానినో ఈ నెల 18న కళ్ళకు గంతలు కట్టుకొని బుల్లెట్ మోటార్‌సైకిల్‌ను పురవీధులలో నడిపి ప్రజలను ఆశ్చర్యచకితులను చేశారు. ప్రదర్శన ప్రారంభానికి ముందు శంకర్ విలాస్ సెంటర్‌వద్ద సి.ఐ. శ్రీ ఎ.ఆర్.కె. రాజు డా॥ కానినో రెండు కళ్ళపై మైదా పిండి పెట్టి, దానిపై నల్లగుడ్డకట్టి, మందమైన నల్ల సంచిని ముఖమంతా కప్పారు. రిపబ్లికన్ పార్టీ నాయకులు శ్రీ కన్నమరాజు నల్ల సంచిని పరిశీలించి, కనిపించే అవకాశంలేదని ధృవీకరించారు.

ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, సింగపూర్ వంటి అనేక దేశాలలో ఇంద్రజాల ప్రదర్శనలిచ్చి ప్రజల మన్నలను పొందారు. మన దేశంలో గూడా అనేక నగరాలలో ప్రదర్శన ఇచ్చాడు. అనకాపల్లి స్వస్థలమయిన డా॥ కానినో కేరళలో కళాశాల విద్య ముగించి, జర్మన్‌లో మానసిక శాస్త్రంలో పరిశోధనా వ్యాసం సమర్పించి పి. హెచ్. డి. పట్టా పొందారు.

తని వద్ద మానవాతీత శక్తులు, దైవ శక్తులు ఏవీలేవని, కేవలం ఇంద్రజాలమని విలేకర్లతో చెప్పాడు. గత మార్చిలో విజయవాడలో గొప్ప ప్రచారంతో "ది గ్రేట్ ఎస్కేప్" నిర్వహించి విమర్శలకు గురయిన ఉదంతాన్ని ప్రస్తావించగా అక్కడ తన కార్యక్రమం విజయవంతమయిందని అన్నాడు.

విజయవాడలో కృష్ణానది తీరాన ఒక పెట్రోల్ ఆయనను పెట్టగా, పది సెకన్లనే టెండి సెంటర్ వద్ద ప్రత్యక్షమయ్యారు. వేదిక అడుగు భాగంలో స్వరంగం ఉండటం చూసి కొందరు తాను దానినుండి పారిపోయానని అంటున్నారని, అయితే దారిలో ఎవరూ చూడలేదని అన్నాడు.

తాను ప్రదర్శించే అంశాలన్నీ కేవలం కొన్ని "ట్రిక్" లేనని, అభ్యాసం ద్వారా ఎవ్వరయినా చేయవచ్చని పేర్కొన్నారు. అయితే వాటివల్ల ఆకర్షణ కాపాడటానికై పద్ధతులను గోప్యంగా ఉంచుతున్నామని తెలిపారు.

జూదగృహాలపై పోలీసులు దాడి

విజయవాడ, నవంబరు 21: 18వ తేదీన లబ్బీపేట, పకీరు గూడెం, కృష్ణలంక ప్రాంతాలలో జూదం ఆడుతున్న గృహాలపై పోలీసులు దాడిచేసి 18 మందిని అరెస్టు చేశారు. వారి వద్దగల రు. 376 నగదును స్వాధీన పరుచుకున్నారు. వారినందరిని నేడు మేజస్ట్రేట్ కోర్టుకు హాజరు పరచగా వారందరికీ కలిపి రు. 545 జరిమానా విధించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రంగారావు ఈ దాడులు నిర్వహించారు.

లేఖలు

కులతత్వమా?

ఆర్యా! కాంగ్రెస్‌పార్టీ మంత్రి పదవులకు ఎంపిక సమర్థత, నిజాయితీలపిట్టి కాకుండా కులాలను బట్టి ఎన్నిక చేసి కుల తత్వాన్ని పెంచుతుంది అని విమర్శించిన శ్రీ రామారావు తన మంత్రివర్గాన్ని కుల తత్వంతో విస్తరించి పైగా ఏ కులానికి ఎన్ని పదవులు వచ్చినాయో వివరించి (జనాభా లెక్కలులాగా) చెప్పటం సిగ్గుచేట. తన మంత్రివర్గంలో కులప్రసక్తి వుండదు అన్న కులరాజర్షిగారు ఇప్పుడు ఏమంటారు? విద్యార్థుల సర్టిఫికెట్‌లలో కులాన్ని తెలిపేసర్టిఫికెట్‌లు వుండకూడదు, కులతత్వాన్ని రూపుమాపాలని అన్న శ్రీ రామారావు నేడు ఎవరి కులాన్ని ఎవడు మరచిపోతాడు. (ఎన్ని వేషాలు వేసినా) అని అంటున్నారు. బూడిద తప్ప ఏమీ లేదు అన్న మన సన్యాసిగారు రాజర్షిగా బట్టలు మార్చినా కులాన్ని మాత్రం వదలలేకుండా వున్నారు. తన కులాభిమానం తగ్గించుకోలేని శ్రీ రామారావు కుల తత్వాన్ని రూపుమాపుతారా? కుల మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా వున్న వారే నిజమైన జాతీయ నాయకులు.

బాడిగ వెంకట్, స్నేహనగర్, కురెళ్ల గూడెం, (వ. గో.)

శ్రీ పి. వి. రాజీనామా—యెందుకు?

ఆర్యా, శ్రీ చెన్నారెడ్డిగారి పార్టీ కార్యకర్త సభ్యుడు శ్రీ చలంరెడ్డి విజ్ఞప్తి అనుచితం, మన ప్రియతమ గాంధీజీ హత్య జరిగినప్పుడు హోం మంత్రి శ్రీ సర్దార్ పటేల్ రాజీనామా యిచ్చినారా?! దుర్మార్గులు, మత పిచ్చిలో జరిపిన, మారణ కృత్యం వెనుక చాలా కుట్ర వున్నదనీ, దానిని జాగ్రత్తగా పరిశీలించి ప్రకటించుటకుగాను కేంద్రంలో చురుకుగా పనిచేయుచున్న శ్రీ పి. వి. నరసింహారావుగారు యిట్టి పరిస్థితిలో రాజీనామా చేయకూడదు. చిన్నవాడైన శ్రీ రాజీవ్‌గాంధీకి అండదండగా యుండి, తన శాయశక్తులా క్లిష్ట పరిస్థితులను యెదుర్కొని శాంతిని చేకూర్చుట అయన విధిగా మేము భావించుచున్నాము. ఇంటిదొంగను ఈశ్వరుడైనా పట్టజాలడని ఆర్యోక్తి! అంగరక్షకులే ఈ హత్యకు పాల్పడుట దురదృష్టం! యిందుకు నరసింహారావుగారు భద్రత కల్పించడంలో విఫలం అయినట్లు ప్రకటించుట హాస్యాస్పదం!

పాటిబండ్ల హనుమంతరావు, ఉయ్యూరు

భారతరత్నకు శ్రద్ధాంజలి

ఆర్యా, భారతజాతి బంగారు భవిష్యత్తు తీర్చిదిద్ది, యావత్ ప్రపంచంలోను భారత దేశ కీర్తి ప్రతిష్ఠలను యినుమడింపచేయుటకై అహోరాత్రులు శ్రమపడుతూ, పంచవర్ష ప్రణాళికల ద్వారా 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంద్వారా, దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడపడమేగాక, పీడిత తాడిత ప్రజాకోటికి ఇలవేల్పుగా, హరిజన గిరిజన, మైనారిటీ వెనుకబడిన తరగతుల ప్రజల పెన్నిధిగా, యావత్ జాతికి ఆశాజ్యోతిగా వెలుగొంది, పూజ్య బాపూజీ, నెహ్రూజీ ఆశయాలకు అనుగుణంగా, యుద్ధ నివారణ కార్యక్రమాలు ఆచరిస్తూ, శాంతి సందేశకురాలిగా, దెబ్బదికోట్ల భారతీయులను కంటిపాపలవలె కాపాడుటకు కంకణం కట్టుకొని భారతప్రధానిగా, అఖిల భారత కాంగ్రెస్(ఐ) అధ్యక్షురాలిగా తన విద్యుక్త ధర్మాలను నెరవేరుస్తూ ప్రతిపక్షాల వన్నాగాలను ఎదుర్కొంటూ, భారత దేశ పరిపాలనా రథ సారథ్యాన్ని నిర్వహిస్తూ అలీన దేశ నేతల శిఖరాగ్ర సభలను ఢిల్లీలో నిర్వహించి 130 దేశాలు ఏర్పాటు చేసుకున్న సంఘానికి ఏకగ్రీవంగా అధ్యక్షురాలిగా ఎన్నుకోబడి, విభిన్న భావాలతో అనేక దృక్పథాలతో నతమవమవుతున్న "కామన్వెల్త్ అగ్రరాజ్యాల" మహాసభలను కూడా మన భారత రాజధాని ఢిల్లీలో జయప్రదంగా నిర్వహించిన "భారతరత్న" శ్రీమతి ఇందిరాగాంధి మతోన్మాదులయిన తన అంగరక్షకుల చేతిలో దారుణహత్యకు గురికావడం దేశ ప్రజలందరికీ దిగ్భ్రాంతిని కలిగించింది. ఆమె భౌతికంగా మనకు దూరమయినా ఆమె ఆశయాలు పరిపక్వ జేయడానికి ప్రస్తుత ప్రధాని శ్రీ రాజీవ్ గాంధికి సహకరిస్తూ అందరు శ్రమించాలి. శ్రీమతి గాంధి మరణం వల్ల అశ్రుతర్పణంతో మా శ్రద్ధాంజలి.

జి. శివకుమార్ కుటుంబ సభ్యులు, ఇంటి నెం. 10-107, మ ల్లా రి వీ ధి, యమ్మిగనూరు-518360.

అధిక ధరలు

ఆర్యా, ఈ మధ్యకాలంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటుతున్నాయి. ప్రభుత్వంవారు వీటిగురించి కొంచెమయినా పట్టించుకోవడం లేదు. ఏదో కిలో బియ్యం రెండు రూపాయలకి అమ్ముతున్నారు కదా! అని అనుకుంటే నిత్యావసర వస్తువుల ధరలు మండి పోతున్నాయి. చింతపండు, మిరపకాయలు, వుల్లిపాయల ధరలు సగానికి సగం పెంచారు. కోటాలో ఇచ్చిన బియ్యం అయిపోగానే ఇవతల బియ్యం కొందామంటే కిలో3.00 అమ్ముతున్నాయి. ఇలా ధరలు అధికముగా పెరగడమువలన ముఖ్యముగా కూలి పనులు చేసుకునేవారు, మధ్య తరగతివారు ఎన్నో ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఒక్క బియ్యం కిలో రెండు రూపాయలకు అమ్మిండగానే ప్రజల అవసరాలు తీరవని మన ప్రభుత్వంవారు తెలుసు కుంటాగని, వెంటనే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించే ప్రయత్నము చేస్తారని కోరుకుంటున్నాను.

చుండి వెంకటసుబ్బారావు, మైలవరం, (కృష్ణా) 521230.

దక్షిణాదిని పవిత్ర నదులు లేవా?

ఆర్య, మనప్రియతమ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అస్తికలశము హైదరాబాదు తెచ్చిన సమయములో "గవర్నద్వ్యాఖ్య"లో అకాశవాణివారు-చితాభస్మము హిమాలయములపై వల్లుతాడు, మన పవిత్ర నదులన్నీ అక్కడే పుట్టాయికనక హిమాలయాలపై జల్లితే అన్ని పవిత్రనదులలోనూ చితాభస్మ నిమజ్జనం చేసినట్లే" అన్నారు- అయితే మన కృష్ణా, గోదావరీ, కావేరీ మొదలైన నదులు పవిత్రనదులకావా? అట్టిదేశ నాయకుల చితాభస్మము దేశంలోని అన్ని జీవనదుల్లోనూ నిమజ్జనం చెయ్యాలి. త్రివేణీ సంగమంలో కూడా కలపాలి. ఇలాంటి విషయాల్లో ఉత్తర, దక్షిణ భేదభావం వుండరాదు. ఆమె దేశాధినేత్రియే కాక ప్రపంచ నాయకురాలు కూడా.

గరిగిపాటి శ్రీ రామమూర్తి, రామచంద్రపురం.

కోరిక

ఆర్యా, భారతదేశం పూ



విజయవాడ ఫిలిమ్ సొసైటీ ఈ 13న రోటరీ ఆడిటోరియంలో నిర్వహించిన జర్మన్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న శ్రీ ఊల్పెగాంగ్ మేనేజర్, డైరెక్టర్, మాక్సు ముల్లర్‌భవన్ హైదరాబాదు. మిగిలినవారు వరుసగా మిసెస్ కెట్టూరక్కాట్, శ్రీమతి ఊర్మిలా సుబ్బారావు, ఐ.ఎ.ఎస్, కమీషనర్, మునిసిపల్ కార్పొరేషను, శ్రీ ఎ. దయాకారి, ఐ.ఎ.ఎస్. సబ్‌కలెక్టరు మరియు అధ్యాపకులు వి.ఎ.సో. శ్రీ లంకా గోవిందరాజులు, మేయరు, మునిసిపల్ కార్పొరేషన్, శ్రీ కెట్టూరక్కాట్, షో నిర్వాహకులు.

వార్తా కదంబం

భర్తను చంపిన భార్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 21: తిట్టాడన్న కోపంతో భర్తను కర్రతో తలపై దాది చంపివేసిన ఒక భార్య ఉదంతం నేడు వెలుగులోకి వచ్చింది.

70 సంవత్సరాల అమీర్ హుజూరు నసీరున్నీసా రెండవ భార్య. ఆమె ఇక్కడ ఒక ఆసుపత్రిలో ఆయాగా పని చేస్తోంది.

గత ఆదివారంనాడు నసీరున్నీసా అలవక్తనుండి రావటం అలస్యమైనందువలన అమీర్ హుజూ తిట్టాడట. వెంటనే ఉక్రోషాన్ని పట్టలేక ఆమె చేతికర్ర తీసుకుని భర్త తలపై మోదిందిట. దాంతో రక్తస్రావం జరిగి అతను స్పృహకోల్పోయినందువలన ఆటోరిక్షాలో ఆసుపత్రికి తీసికొని వెడుతుండగా దారిలోనే చనిపోయాడు. శవాన్ని ఇంటికి తీసికొచ్చి వెంటనే ఖననం చేశారని తెలిసిన విషయాన్ని తెలుపుతూ లక్ష్మీనగర్‌కు చెందిన ఒక వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

శత్రినాకా పోలీసస్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామిరెడ్డి కేసుదర్యాప్తుజరుపుతున్నారు.

పాత్రికేయులకు నియమావళి : మద్రాసులో సభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 21: రాష్ట్ర లోక్‌సభ, తమిళనాడు రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా పాత్రికేయులు వృత్తిపరమైన నియమావళిని రూపొందించేందుకు భారత పాత్రికేయుల సమాఖ్య జాతీయ మండలి ఈనెల 24-25 తేదీలలో మద్రాసులో సమావేశమవుతోంది.

శ్రీమతి గాంధి హత్య సందర్భంగా దేశంలో ఇటీవల జరిగిన అల్లర్లలో భారతీయ పత్రికలు వుదహరించిన తీరును ఈ సమావేశంలో సమీక్షిస్తాడు.

భారత పాత్రికేయుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ కె. విక్రమరావు శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో పై విషయాలు తెలియజేస్తూ, ఈ సమావేశానికి 22 రాష్ట్రాల నుండి సుమారు 350 మంది ప్రతినిధులు హాజరు కాగలరన్నారు.

ఈ సమావేశాన్ని కేంద్ర ఇంధన శాఖ మంత్రి శ్రీ వి. శంకరన్ ప్రారంభిస్తారు. కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ పి. ఎన్. గాడ్గిల్, కేరళ, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, తమిళనాడు రాష్ట్ర తాత్కాలికముఖ్యమంత్రికూడా ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

జర్నలిస్టుల్కి నాల్గవ వేతన బోర్డును నియమించాలని, తాత్కాలిక భృతిని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాజాజీ హాలు నుండి మెరీనా బీచ్‌లోని కార్మికుల విగ్రహం వరకు జర్నలిస్టులు ఊరేగింపు జరుపుతారు.

దవాఖానాలో మోరదుర్గంధం

మహబూబ్‌నగర్, నవంబరు 21 : స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి పరిస్థితి అధ్వాన్నంగా వుందని ఈ నియోజకవర్గం తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర రెడ్డి తెలిపారు.

ఈ ఆస్పత్రికి వచ్చిన రోగులకు ఉపశమనం కలుగకపోగా కొత్త రోగాలు తగులుకొనే ప్రమాదం వుందని, రోగులు గదులు మందుల వాసనకుమాడు, కంపు కొట్టుతున్నాయని, డాక్టర్లు సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని అయన అన్నారు.

సాహితీ సమితి వార్షికోత్సవం

మహబూబ్‌నగర్ జిల్లా సాహితీ సమావేశం వార్షికోత్సవం ఈనెల చివరి వారంలోగాని, డిసెంబర్ మొదటివారంలో గాని పెద్దఎత్తునజరుగుతుందని తెలుస్తున్నది.

ఈ వార్షికోత్సవంలో పలువురుప్రముఖ సాహిత్యవేత్తలు పాల్గొంటారని, ప్రముఖ న్యాయవాది శ్రీ సి. ఆర్. భగవంతరావు మున్నగువారు పాల్గొంటారని, సమితి అధ్యక్షులు శ్రీ తోటపల్లి కృష్ణమూర్తి తెలిపారు.

ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

స్థానిక లయన్స్ క్లబ్ వారు ప్రతి శనివారం సాయంకాలం ఉచిత నేత్ర చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరం నిర్వహకులు డాక్టర్ ఎం. ఆశిరెడ్డి, డాక్టర్ ఎస్. ఎ. కమాల్.

కళ్ళజోడు, మందులు కూడా ఉచితంగా ఇస్తున్నారు. ఇంతవరకు ఈ శిబిరం 373 మందికి చికిత్స చేసింది. గాంధీ జయంతి నాడు 103 మందికి చికిత్స జరిగింది.

ఆదోనిలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

ఆదోని, నవంబరు 21 : కర్నూలు జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఆదోని ఎలిమెంటరీ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది.

ఆదోని ఇన్‌కం టాక్సు ఆఫీసరు శ్రీ వై. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. స్థానిక కొఠారీ మిల్లు మేనేజరు శ్రీ వి. కె. రామరత్నం వైజ్ఞానిక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

వై. ఎం. కె. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వేదవ్యాసాచార్లు అతిథులకు ఆహ్వానం పలికారు. కర్నూలుజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. దుర్గాప్రసాద్ మాట్లాడారు.

సుమారు 35 సెకండరీ పాఠశాలలు, 14 గ్రామ ప్రాంతాల నుంచి, 18 పట్టణముల నుంచి, 2 అప్పర్ ప్రయివేటు స్కూళ్ళు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి.

ఆదోని ఉప విద్యాశాఖాధికారి శ్రీ పి. లక్ష్మయ్య వందన సమర్పణచేశారు. (వి)

ప. గో. జిల్లాలో అదనపు దాళ్వా : కలెక్టరు వెల్లడి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఏలూరు, నవంబరు 21 : పశ్చిమగోదావరి జిల్లాలో, గోదావరి పశ్చిమ డెల్టా క్రింద 1.08,000 ఎకరాలలో అదనపు దాళ్వా వేయడానికి నీరు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని జిల్లా కలెక్టరు శ్రీ ప్రియదర్శి దాసు వెల్లడించారు.

ఈ అదనపు దాళ్వాగాక మామూలుగా రొటేషన్ పద్ధతిలో రెండు లక్షల ఎకరాలకు నీరు లభిస్తుంది.

నీరు సరఫరాఅయ్యే ప్రకటిత ప్రాంతాలలో మాత్రమే రైతులు సాదుమళ్లు వేయవలసిందిగా సూచించారు.

గోదావరి పశ్చిమ డెల్టా మెయిన్‌కాలువ క్రింద 650 ఎకరాలు,ఏలూరు కాలువ క్రింద 9500 ఎకరాలు "జంక్షన్ కాలువ క్రింద 9700 ఎకరాలు. యు. డబ్ల్యూ. కాలువ క్రింద 10. 400 ఎకరాలు, ఉండి కాలువ క్రిందద 21 వేల ఎకరాలు, ఓ. డబ్ల్యూ. కాలువ క్రింద 2,300 ఎకరాలు, అత్తిలి కాలువ క్రింద 11,500 ఎకరాలు. జి.అండ్.వి. కాలువ క్రింద 14 వేలఎకరాలు. కంకపర్రు కాలువ క్రింద వెయ్యి ఎకరాలు, దాంక్ కాలువ క్రింద 7,700 ఎకరాలు. నర్సాపురం కాలువ క్రింద 17 వేల ఎకరాలకు అదనపు దాళ్వా వేయడానికి ఈ ఏడాది నీరు సరఫరా చేయడం జరుగుతుంది .

ఈ నీరు సరఫరా అయ్యే ప్రాంతాల గురించి రైతులకు తెలుపవలసిందిగా జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులకు, ఇరిగేషన్, అధికారులకు సూచించారు. (వి)

జ్యోతిష్య శాస్త్రనేత్త సలహా సమాధానాలకు

ప్రశ్న పంపువారు జతపరచవలసిన కూపన్

జతపరించవలెను.

జనన తేది—సమయం
జనన ప్రదేశం
జనన కాలం

దశా శేషం సం. వె. రో.

రాశి | అంశ

ప్రశ్న :

పేరు :

ఊరు :

పరిశోధనా ప్రమాణాలను మెరుగుపరచాలి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 21 : విశ్వవిద్యాలయాలలో జరుపబడుతున్న పరిశోధనా ప్రమాణాలు మెరుగు పరచాలని కేవలం అర్హత, అభిరుచి కలవారికే అవకాశం కలించాలని నాగార్జున విశ్వవిద్యాలయంలో యు. జి. సి. ఆధ్వర్యములో తెలుగు శాఖ నిర్వహిస్తున్న "వర్క్‌షాపు' లో పలువురు సూచిస్తున్నారు.

యు. జి. సి. ఆధ్వర్యంలో "జూనియర్ రీసెర్చి ఫెలాషిప్" కొరకై అభ్యర్థులను ఎంపిక చేసుకోవడానికి జాతీయ స్థాయిలో జరిగే ప్రవేశ పరీక్షలకు తెలుగు శాఖలో అవసరమయిన పాఠ్యాంశాలను ప్రశ్న పత్రాల పరిధిని రూపొందించడానికి ఉద్దేశించిన 10 రోజుల వర్క్‌షాప్‌ను నాగార్జున ఉపాధ్యక్షులు డా. కె. రాజారాం మోహనరావు ప్రారంభించారు.

భారత దేశంలో 10 విశ్వ విద్యాలయాలలో పోస్టుగ్రాడ్యుయేట్ స్థాయిలో తెలుగు భాషను బోధిస్తూన్నారని వర్క్‌షాపు సమన్వయకర్త డా. టి. దొరప్ప అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

పరిశోధన రంగంలో, అధ్యాపకరంగాలలోఏధాత్మఅభివృద్ధి చెందాలన్నా ఇంగ్లీషు, సంస్కృతంలో ప్రావీణ్యం అవసరమని హైదరాబాదు విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ కె. వీరభద్రరావు సూచించారు

విద్యార్థులు సీటు వచ్చిందని కోర్సులో చేరడం, ఉద్యోగం వచ్చిందని చేరడం గాక ఆయా రంగాలలో ప్రవేశానికి వారికి స్తోమత కలిగించడం పట్ల జాగ్రత్త వహించాలని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో పేర్కొన్నారు.

ఆచార్య చిలకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి (ఆంధ్ర). శ్రీ ఆచార్య కె. గోపాలకృష్ణారావు (ఉస్మానియా). ఆచార్య టి. కోదేశ్వరరావు (శ్రీకృష్ణదేవరాయ). శ్రీ కె. వి. రామకోటి శాస్త్రి (కాకతీయ). శ్రీ జె. సూర్యనారాయణ (శ్రీ వెంకటేశ్వర), గూడా సదస్సులో పాల్గొన్నారు.

గుంటూరు నుండి హరికిషన్ పోటీ ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 21 : లోక్‌సభ ఎన్నికలలో గుంటూరు నియోజక వర్గం నుండి శ్రీ బసవరాజు హరికిషన్‌రావును తమ అభ్యర్థిగా నిలబెట్టాలని నిర్ణయించినట్లు "యూనిట్ సర్కిల్" ప్రకటించింది. నేటి సంకుచిత వాతావరణంలో అవసరమైన జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించడానికై "యూనిట్ సర్కిల్"ను ఇటీవలనే ప్రారంభించాడు. ఈ సంస్థ నిర్వహకుడు శ్రీ హరికిషన్‌రావు ఏ పార్టీ ప్రమేయం లేకుండా పోటీ చేయగలనని తెలిపాడు.

హైదరాబాదులో హేతువాద సంఘ సభ్యుల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 21 : మతకల్లోలాలకి దారితీసేవిగా వున్న పండుగలని, ఊరేగింపులని రద్దుచేసే చట్టాన్ని రూపొందించమని ముఖ్యమంత్రిని కోపతూ నవివాలయం వద్దకి ఊరేగింపుగా వెళ్ళిన హేతువాద సంఘ సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు.

మహేష్‌యోగికి కేటాయించిన 1100 ఎకరాల భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని హేతువాద సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. రావు ప్రధాన కార్యదర్శి శ్రీ కత్తి పద్మారావులతో పాటు సుమారు వెయ్యిమంది అరెస్టయిన వారిలో వున్నారు.

గుంటూరు నుండి హరికిషన్ పోటీ ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 21 : లోక్‌సభ ఎన్నికలలో గుంటూరు నియోజక వర్గం నుండి శ్రీ బసవరాజు హరికిషన్‌రావును తమ అభ్యర్థిగా నిలబెట్టాలని నిర్ణయించినట్లు "యూనిట్ సర్కిల్" ప్రకటించింది. నేటి సంకుచిత వాతావరణంలో అవసరమైన జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించడానికై "యూనిట్ సర్కిల్"ను ఇటీవలనే ప్రారంభించాడు. ఈ సంస్థ నిర్వహకుడు శ్రీ హరికిషన్‌రావు ఏ పార్టీ ప్రమేయం లేకుండా పోటీ చేయగలనని తెలిపాడు.

నరసాపురం జనతా ఉపాధ్యక్షుని మృతి

నరసాపురం, నవంబరు 21 : పట్టణ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు, వ్యవసాయాభివృద్ధి బ్యాంకు కోశాధికారి ప్రముఖ న్యాయవాది శ్రీ పోలిశెట్టి సూర్యనారాయణమూర్తి (చిట్టిబాబు)(35సం.)ఇటీవల మరణించారు. వీరికి భార్య ఉన్నారు. (క)

శృంగేరి పీఠానికి చేయూత నివ్వండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 21 : శృంగేరి పీఠానికి చెందిన శ్రీ భారతీ తీర్థస్వామి వారి జన్మస్థలమైన నరసరావుపేటలో శంకరమఠం నిర్మించబూనడం పట్ల రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ ధర్మకర్తల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పర్వల కోటేశ్వరరావు హర్షం ప్రకటించారు.

శంకరమఠంలో వేదపాఠశాల, ప్రవచన మందిరం, ఆదిశంకరుల ఆలయము, శారదాంబ ఆలయములను ఏర్పాటు చేయబూనడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. గుంటూరు, ఒంగోలు పట్టణంలో గూడా శంకరమఠాలను త్వరలో నిర్మించాలనీ కోరారు.

శృంగేరి పీఠం స్వీకరించిన ఈ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం, భక్తులు తగు సహాయం చేసి, చేయూతనివ్వాలని అయన విజ్ఞప్తి చేశారు.

కూనవరం గ్రామంలో పాఠశాల భవనం

కోరుకొండ, నవంబరు 21 : కూనవరం గ్రామంలో దాత శ్రీ నలమోలు గంగరాజు ఇచ్చిన స్థలంలో బి.డి.ఓ. శ్రీ ఎస్. వి. బలగోపాల్ పర్యవేక్షణలో రు. 20 వేల ఖర్చులో నిర్మించిన పాఠశాల భవనానికి బూరుగుపూడి ఎం.ఎల్.ఎ. శ్రీ వెందుర్తి సాంబశివరావు ప్రారంభోత్సవం చేశారు. సర్పంచ్ శ్రీ నేదునూరి సత్యనారాయణ ప్రభృతులు పాల్గొన్నారు.

కోరుకొండలో 1 లక్ష 30 వేల ఖర్చుతో నిర్మించ తలపెట్టిన రైతు సేవా సహకార పరపతి సంఘం గోదాము-గృహాల నిర్మాణానికి సంఘాధ్యక్షులు శ్రీ పి. రాధాకృష్ణమూర్తి శంకుస్థాపన చేశారు. శ్రీ ముంబ్రు రామారావు చౌదరి, సర్పంచ్ డా. వి. సీతారామదార్గవ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 14న రేపల్లెలో "ప్రగతిపథంలో గుంటూరుజిల్లా" సమాచారశాఖచే ఏర్పాటు చేయబడిన ప్రదర్శనను రేపల్లె మునిసిపల్ చైర్మన్ డాక్టరు మైనేని సీతారామయ్య ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం. సమితి అధ్యక్షులు శ్రీ మండే పిచ్చయ్య కూడా చిత్రంలో గలరు.

తెనాలిలో అన్నాబత్తుని అభినందన సభ

తెనాలి, నవంబరు 21 : తెనాలి ప్రజల అందదండలతో శాసన సభ్యునిగా గెలుపొంది, ఈరోజు ఆహోర-పాసనరపరా మంత్రిగా పదవీ దాయతలు స్వీకరించనున్న మంత్రి శ్రీ అన్నాబత్తుని. సత్యన్నారాయణ ఇక్కడ తనకు జరిగిన అభినందన సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఈ అభినందన సభ రానున్న పార్లమెంటు ఎన్నికల బహిరంగ సభగా వర్ణిస్తూ "కాంగ్రెస్ హయాంలో పేదలు కడుపేదలుగాను, ధనవంతులు కోటీశ్వరులు గాను మారిపోయారని. తె. దే. అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని, వరదలవల్ల నష్టపోయిన కుటుంబాలకు 10 కి లో ల చొప్పున నరపరా చేయమని అధికారులను ఆదేశించాను" అని అయన చెప్పారు.

"తెనాలి మున్సిపాలిటీలో కౌన్సిలర్లు ఆఫీసర్లలాగా వ్యవహరిస్తున్నారు. చైర్మన్ పదవి అలంకార ప్రాయమై పోయింది" అని అయన విమర్శించారు.

సమావేశానికి శ్రీ నందం రామకృష్ణ అధ్యక్షత వహించారు.

అభ్యుదయులు మాజీ సమితి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పశు ప్రదర్శనదారుల సంఘ అధ్యక్షులు శ్రీ దాసుబూరి రామమోహనరావు ప్రసంగిస్తూ, అహింసా పారనరపరా శాఖ చేపట్టిన శ్రీ సత్యనారాయణ తన శాఖను సమర్థవంతంగా నిర్వహించగలరని రైతులు ప్రస్తుతం ధాన్యంకొనే వారులేక కష్టదశలో నున్నారని, అందుచేత శ్రీ సత్యనారాయణ చొరవ తీసుకొని ధాన్యం ప్రక్కరాష్ట్రాలకు సరఫరా చేసి, అగిన రేటు నిలకడగా పుంచి ప్రస్తుత సీజనులో రైతులను ఆదుకోవాలనికోరారు తెనాలిలో శ్రీ అలపాటి వెంకట్రామయ్య చేయలేని పనిని మున్సిపల్ చైర్మన్‌గా శ్రీ సత్యనారాయణ తెనాలిని అభివృద్ధి చేసినట్లుగా అయన సేవలు రాష్ట్ర ప్రజలకు అందించాలని కోరారు.

జిల్లాలోని తె. దే. శాసనసభ్యులు 11 మంది. పార్లమెంటుకు తెనాలి తె. దే. టిక్కెట్‌పై పోటీ చేస్తున్న శ్రీ పాటిబండ్ల దక్షిణామూర్తి, శాసనమండలి సభ్యులు శ్రీ ముప్పలనేని నేపగిరిరావు, తె. దే. నాయకులు డా. కొడాలి వీరయ్య, సి. పి. ఎం. నాయకులు శ్రీ పి. నాగేశ్వరరావు, సి. పి. ఐ, నాయకులు శ్రీ నల్లా వీరరాఘవయ్య, బి. జె. పి. నాయకులు శ్రీ రామాచార్యులు, తె. స. అధ్యక్షులు శ్రీ చంద్రమౌళీశ్వరరావులు ప్రసంగించారు.

శ్రీ సత్యనారాయణను అంతకు ముందుగా పల్లెనాదాట్ నుండి పెద్ద ఊరేగింపుగా సభాస్థలికి తీసుకువచ్చి పలువురు కార్మిక సంఘాలవారు, నాయకులు, పలు సంస్థలవారు సన్మానించారు. అనంతరం శ్రీ పి. వి. కె. రావు వందన సమర్పణ కావించారు (క)

విజయవాడ జేసీస్

విజయవాడ, నవంబరు 21: విజయవాడ జేసీస్ అధ్యక్షులుగా శ్రీ ఆర్. వి. జెయిన్, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ ఎ. రామనాథ, మహ్మద్ గౌస్, జి. ఆర్. ఎస్. గుప్తా, కార్యదర్శిగా వి. చిరంజీవిరావు, సంయుక్త కార్యదర్శిగా ఎ. నారాయణరావు, కోశాధికారిగా వి. బాబూరావు ఎన్నికయ్యారు.

ఒంగోలులో జిల్లా అధికారుల సమావేశములో తుఫాను పరిస్థితులను గురించి చర్చించుచున్న రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు. చిత్రంలో జిల్లా కలెక్టరు శ్రీ వి.యస్. సంపత్, జాయింటు కలెక్టరు శ్రీ యం. శ్యామేలాగార్లనుకూడ చూడవచ్చు. యస్. పి. శ్రీ ఆర్. శీతారామారావును కూడ చూడవచ్చు.

23 యోగి నయిన నేను – వివిధ రంగాలలో ప్రముఖులను వళవర్చుకోవడంతో పాటు ... మరోక పని కూడా చేయసాగాను. ఈ దేశంలో దినదినానికి చెడుతున్న ఆర్థిక వ్యవస్థనీ పెట్టుబడిదారీ విధానాన్నీ ఎదుర్కొందుకు వివిధ రంగాలలో కార్మికులు క్రమబద్ధం అవుతున్నారు. సంఘాలు... ఊపిరి పోసుకుంటున్నాయి. కార్మికులలాగే మనమూ సుశిక్షితమూ క్రమబద్ధమూ అతే వ్యక్తిగా చేయలేనిది – సమిష్టిగా సాధించ వచ్చు. మన దేశములో ఎందరో సన్యాసు లున్నారు.... స్వాములున్నారు... బాబాలు... యోగులు... ఋషులు... మహర్షులు... బ్రహ్మచారులు... ఎందరో వున్నారు. ఎలాచ్చీ వీరందరూ చెల్లాచెదురుగా... ఒకరితో ఒకరికి కనీసం పరిచయమైనా లేకుండా చెట్టుకొకరు, పుట్టకొకరు.– అన్న తీరులో ఉన్నారు. వీరినందరినీ సంధాని పరిచే కార్యక్రమము చేపట్టాను, దాని ఫలితమే– నా కన్నుల కింపుగా ఎదురుగా భారత దేశపు ప్రతి రాష్ట్రానికీ ప్రాతినిధ్యం వహిస్తూ యీ సమావేశానికి విచ్చేసిన మీరందరూ! దీనికి కొంత శ్రమ దమాదుల నెదుర్కోవలసి వచ్చినా... కాలహారణమయినా... యీనాడు... దేశములోవి, మన భగవంతుని దూతలందరూ ఒక త్రాటిమీదకు రాగలిగారని సగర్వంగానూ సంతృప్తిగానూ చెప్పగలుగుతున్నాను. మన నిర్ణయాలు... కార్య కలాపాలూ... దేశంలోని మన సభ్యులందరికీ మూడు రోజులకంటె తక్కువ వ్యవధిలోనే చేరి పోతాయి.

మిత్రులారా ! మన సంఘంలో సభ్యుల సంఖ్య యిరవయి లక్షలు– యింత వరకూ అందిన సమాచారాన్ని బట్టి, మనలో వివిధ స్థాయిలున్నాయి.... స్వామి... సన్యాసి... బాబా... యోగి... ఋషి... మహర్షి... అలాగ. అంతేకాక... తాంత్రికులూ, మాంత్రికులూ, జ్యోతిశ్శాస్త్రజ్ఞులూ... హస్తసాముద్రికులూ వీరిని కూడా సాధ్యమయినంత వరకూ మన సంఘములో చేర్చుకున్నాం. ఎందుకంటే – ప్రజా స్వామ్యములో వాసికంటె రాశికే బలమెక్కువ. అదీగాక... తంత్రమూ– మంత్రమూ, జ్యోతిషమూ, హస్తసాముద్రికమూ – యిని స్వాముల నుంచీ దాబాల నుంచీ జనం ఆశిస్తున్నారు.

వాస్తవానికి– మన జాతి బలం అపారమూ, అనూహ్యమూ. ఢిల్లీకి రాజయినా తల్లికి కొడుకేఅన్న సామెత ఎంత నిజమైనా– ఢిల్లీకి కాదు.– దేశానికే అధ్యక్షుడైనా జ్యోతిష్కుడికి మాత్రం లోకువే అన్నది చాలా నిజం. ప్రధాన మంత్రే ఏ ముఖ్య కార్యం చేయాలన్న జాతక చక్రాలు తిరిగేయంచి మనచేత ముహూర్తం పెట్టించుకుని తప్ప చేయరు. ఆ మధ్య – ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కర్ణాభరణం ధరించడానికి, రాత్రులు స్త్రీ వేషం ధరించి – చీర కట్టకుండుకూ కారణం— అలా చేస్తే ఆయన ప్రధానమంత్రి కాగలరని మన సోదరుడొకరు జోస్యం చెప్పడమే. ఈ దేశాన్ని సన్యాసి ఏలతాడని సాముద్రికుడు చెప్పగా – వాడు సన్యాసం స్వీకరించినట్లు పదేపదే తనను తానే "సన్యాసి'' గా చెప్పుకో సాగారు. కాని– నిజం వేరు అది తరువాత చెబుతాను.

యథా రాజా తథా ప్రజా అన్నట్లు– దేశాధ్యక్షులూ, ప్రధాన మంత్రులే. ప్రతి పనికీ జ్యోతిష్కులమీద ఆధారపడుతూంటే – సామాన్యుల సంగతి చెప్పేదేముంది? ఇవాళ – మంత్రి ... ఏం. ఎల్. ఎ. చివరికి పంచాయితీ బోర్డు మెంబరు కూడా చెయ్యి చూపించుకోకుండా ఏ పనీ మొదలుపెట్టరు.

ఆ మధ్య– రాష్ట్రపతి, రాజమండ్రి సిద్ధాంతిని నాడీశాస్త్రం కోసం కలుసుకోడమూ... సింహాచలంలో మరో సన్యాసిని కలుసుకోవడమూ– మీరందరూ వార్తా పత్రికలలో చదివే ఉంటారు.

ప్రముఖ శాస్త్రజ్ఞులు– మన పుట్టపర్తి సాయిబాబాగారి ప్రథమ శిష్యులు ! వారి అమ్మాయి వివాహం– సాయిబాబాగారు ఆజ్ఞాపించిన పద్ధతిలోనే జరిపించారు.

మన దేశంలోనే అత్యధిక సంపన్నులయిన బిర్లాలు– ఢిల్లీలో, మధురలో... యింకా ఎన్నెన్ని చోటులలోనో– దైవ మందిరాలు కట్టించడం– ఎవరినలహాననుసరించి? మన బాబాల ఆజ్ఞను శిరసావహించే.

ఇవాళ– ప్రజలనపరిమితంగా ఆకర్షించుకోగలుగుతున్నది– సినిమా నటులూ, నటీమణులూ. ఇది నిర్వివాదమూ, నిస్సందేహమూ అయిన నిజం. కాని– ఆ నటీనటుల నాడింపగలిగే శక్తి సామర్థ్యా లెవరి చేతిలో ఉన్నాయి? మనవారి చేతులలోనే. ఆస్థాన జ్యోతిష్కుడు జోసంచే తప్ప– అగ్రిమెంటుపై సంతకం చేయరు తారలు ! నిర్మాత– మంచి ముహూర్తం చూపించుకుని తప్ప రంగంలోకి దిగరు. సినిమా డబ్బాలను తిరుపతి దేవుడికి చూపి తప్ప విడుదల తేదీ ప్రకటించక పోవడం సర్వజన విదితమే. మనవారి ఆగ్రహాలను క్రమం తప్పకుండా సందర్శించి ఆశీర్వాదాలు తీసుకునే తారలెందరో !

ఇలాగ–
బళ్వర్యం,
అదిభారం,
రాజకీయం,
కళ–

అన్నీ మనవారికి పాదాభివందనం గావిస్తున్నట్లేగదా ? లాయర్లు... డాక్టర్లు... ఇంజనీర్లు... స్మగ్లర్లు అందరూ– మనవారిని నమ్మి సేవించేవారే.

రాజకీయ నాయకులు– మీటింగులకు మనుషులని డబ్బు యిచ్చి తెచ్చుకోవారి. కాని... మనకా అవసరం లేదు. సినిమా తారల తరువాత– ప్రజలలో మనమంటేనే ఆకర్షణ. విటికెదురుబూరిది... విభూదికోసం– ప్రజలు తందోపరందాలుగా ఎగబడతారు!

మిత్రులారా ! వ్యాపారం ప్రారంభించాలంటే మనం అమోదం తెలుపారి. మనం లేని రంగంలేదు. మీకు తెలిసే ఉంటుంది– స్మగ్లింగ్‌కి కూడా సుముహూర్తం పెట్టించుకుంటారు.

గుట్టపు సంధాలు... లాటరీలు... స్పెక్యులేషన్... చివరికి హత్యచేయాలన్నా ముహూర్త నిర్ణయం గావించుకుంటారు ! ముహూర్త నిర్ణయం హిందూమతంలో ఒక భాగం. మతమంటే మనం... బాబాలం... యోగులం... మహర్షులం... కనుక– మన బలమెంతో మీరు ఊహించుకోగలరు. జ్యోతిష్కులూ... హస్తసాముద్రికులూ... సంఖ్యాశాస్త్రజ్ఞులూ– దాబాలూ లేకపోతే– యీ దేశంలో– పనులన్నీ స్థంభించిపోతాయన్నా ఆశ్చర్యం లేదు.

అంటే... మనం... మూఢమ్మడిగా... సమ్మెచేస్తే– తక్షణం దేశం అల్లకల్లోలమై పోతుందన్నమాట. నమ్మలేక పోతున్నారు కదూ? కాని... ఇది... నిజమే.

[ఇంకా ఉంది]

చెక్కలి సాహిత్య సాంస్కృతిక సమాజ అధ్యక్షులు శ్రీ ఆర్. పద్మనాభరావు ప్రముఖ సాంస్కృతీ పండితులు శ్రీ యమ్. వి. శేషాచార్యులు ఐదిలీ పందర్భముగా సన్మానించుచున్న దృశ్యం.

దేశ సేవకే అంకితం

న్యూఢిల్లీ, నవంబర్ 21:
లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే విషయంపై తానింకా ఎలాటి నిర్ణయం తీసుకోలేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు తెలిపారు.

గుంటూరు నియోజకవర్గం నుండో కృష్ణాజిల్లాలోని ఏదోక నియోజకవర్గం నుండో మీరు పోటీ చేయదలచుకున్నారట కదా అని విలేఖరులు శ్రీ ఎన్టీఆర్‌ను అడిగితే "ఎవరైనా నిర్ణయం తీసుకోలేదు" అని మాత్రం జవాబు ఇచ్చారు.

శ్రీమతి గాంధీ మరణం తర్వాత శ్రీ ఎన్టీ రామారావు ప్రధాన మంత్రి అవుతారని ఒక జ్యోతిష్కుడు చెప్పిన జోస్యాన్ని ఒక విలేఖరి ప్రస్తావించగా "మొట్టమొదటి విషయంలో నాకు ఎంతమాత్రం నంతే లేదు ఇక రెండవ విషయం అంటారా అప్పుడు అతడు మరిన్ని జ్యోతిష్యాలు చెప్పే వ్యక్తి అవుతాడు దేశానికి ప్రజలకు సేవచేయడానికే నేను నిర్ణయించుకున్నాను. అదే నా అసక్తి" అని శ్రీ ఎన్టీ ఆర్ చెప్పారు.

మృతుల సంఖ్య 334 కి పెరుగుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబరు 21:
ఒక్క నెలూరు జిల్లాలో నే 316 మంది వృద్ధులు తుఫానుకు బలయిపోయారని జిల్లా కలెక్టరు కుమారస్వామిరావు హోమ్ రేడియో నెట్ ద్వారా సదివాలయా కి పంపిన సందేశంలో పేర్కొన్నారు. కృష్ణా జిల్లాలో 18 మంది చనిపోయినట్లు తెలుస్తోంది.

తుఫానులో నెలూరు జిల్లా బాగా నష్టానికి గురయినట్లు ఆ సందేశం ద్వారా తెలుస్తోంది. జిల్లాలో దాదాపు 24106 వరుసలు చనిపోయాయనీ, 62000 గృహాలు పాక్షికంగా దెబ్బ తిన్నాయనీ, 82368 హెక్టార్ల పంట పొలాలు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయని అందులో [illegible] ఉంది.

జిల్లాలోని 328 ప్రాంతాలలో రోడ్లకు గండ్లు పడినట్లు కలెక్టర్ పేర్కొంటూ, సుమారు 194 కి. మీ. దాకా మున్సిపల్ రోడ్లు దెబ్బ తిన్నాయని చెప్పారు.

సుమారు 243 చెరువులకు, 547 చిన్ననీటి నిరోధ నిర్మాణాలు పూర్తిగా గండ్లు పడి ప్రవహిస్తున్నాయనీ మున్సిపల్ డైరెక్టరేట్ నీటి పథకాలకు సుమారు 53.66 లక్షల నష్టం వాటిల్లిందనీ, అదేవిధంగా రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖకు సుమారు 411.31 లక్షల నష్టానికి గురయిందని ఆయన తెలిపారు.

పంచాయతీ రాజ్ శాఖకు చెందిన 488 భవనాలు [ఇందులోనే పాఠశాలల భవనాలు కూడా వున్నాయి.], రోడ్లు మరియు భవనాల శాఖకు చెందిన 143 భవనాలు, 52 మున్సిపాలిటీ భవనాలు పాక్షికంగా కొన్ని పూర్తిగా కొన్ని దెబ్బతిన్నాయి.

నెల్లూరు జిల్లాలో తుఫాను బాధితులకు రక్షణ నిమిత్తం పాటుపడుతూ 268 టీములు పనిచేస్తుండగా 807 నౌకా యుక్త చర్యల శిబిరాలు వున్నాయని జిల్లా కలెక్టర్ తెలుపుతూ సుమారు 24 వేల 889 అన్నం పొట్లాలను 757.87 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని బాధితులకు ప్రభుత్వం సరఫరా చేసినట్లు చెప్పారు.

అనంతపురం లోక్‌సభ టిక్కెట్లు ఎవరికి?

కదిరి, నవంబరు 21:
అనంతపురం జిల్లాలో అనంతపురం, హిందూపురం రెండు పార్లమెంటరీ నియోజక వర్గాలు ఉన్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ (ఐ) అధినేతలే ఉన్నారు. అనంతపురం శ్రీ డి. పుల్లయ్య. హిందూపురం శ్రీ సి. బయ్యారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. శ్రీమతి ఇందిరాగాంధీ హత్యానంతరం జిల్లా రాజకీయాలలో చెప్పుకోతగ్గ మార్పు వచ్చింది. శ్రీమతి ఇందిరా గాంధీ ఉన్నప్పుడు అనంతపురం సీటును శ్రీ పుల్లయ్య వదలి కర్నూటకలోని బళ్లారి నుండి పోటీ చేయాలని శ్రీ బయ్యారెడ్డి మూడు సార్లు పార్లమెంటరీకి ఎన్నికయ్యారు. ఒక నాకు సీటు అక్కరలేదని సన్నిహితులతో చెప్పారు.

శ్రీమతి గాంధీ హత్య వల్ల జిల్లాలో కాంగ్రెస్ (ఐ) పలుకుబడి పెరిగిన దృష్ట్యా కాంగ్రెస్ (ఐ) పార్టీ టిక్కెట్లకు పోటీ లాటీ కూడా ఎక్కువైంది. అనంతపురం టికెట్ ప్రస్తుత సభ్యులు శ్రీ డి. పుల్లయ్య, జిల్లా కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ [illegible] మరియు కాంగ్రెస్ టిక్కెట్టుకు ప్రయత్నిస్తున్నారు.

హిందూపురం సీటుకు ప్రస్తుత సభ్యులు శ్రీ సి. బయ్యారెడ్డి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ దేశాయి రెడ్డి, రెడ్డి, మాజీ మంత్రులు శ్రీ అగిశం వీరప్ప, శ్రీ నిరంజన్, మదనకర వై. సి. కిమ్మారెడ్డి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

తెలుగు దేశపుపార్టీ నిరవధిక అనంతపురం సీటుకు శ్రీ జొన్నా ఆదినారాయణ రావు శ్రీ డి. నారాయణస్వామి ప్రయత్నాలు చేస్తున్నారు. హిందూపురం సీటుకు శ్రీ కె. రామచంద్రారెడ్డి కడప్ మున్సిపల్ చైర్మన్ శ్రీ సి. ఎ. రసూల్, కేసులు మరియు హోమ్ నిరసిత్ హోరెడి పక్కిరారెడ్డి, నరసే గౌడ్‌లు ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి షాకీరు, ఐ. నరసింహారెడ్డి కోసం ప్రయత్నిస్తున్నారు.

అనంతపురం సీటును ప్రస్తుత సభ్యుడు అధ్యక్షుడికి వదలి పెట్టి మూడు సార్లు ఉన్నట్లు పార్టీ కార్యకర్తలు తలిపారు. అప్పుడు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ప్రతిపక్షాల అభ్యర్థిగా నిలబడ్డారు.

శ్రీ రెడ్డిపరెడ్డికి అప్పుడే ప్రచారం అరంభమయింది. జిల్లాపరిషత్ చైర్మన్‌గా ఆయనకు మంచిపలుకుబడి ఉంది. అయనకు టికెట్టు ఇస్తే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాంగ్రెస్ (ఐ) వారు శ్రీ రెడ్డిపరెడ్డిని అభ్యర్థిగా ప్రకటిస్తే తెలుగుదేశం వారు శ్రీ ఐ. నరసింహారెడ్డి (జిల్లా సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు) పోటీగా పెట్టాలని ప్రయత్నాలు సాగుతున్నాయి.

ఈ నారీ హిందూపురం సీటును వెనుకబడినవారికిస్తే శ్రీ అగిశం వీరప్ప మాజీ మంత్రి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా ప్రకటించవచ్చును అయనకు పోటీగా శ్రీ వరదేగౌడ్‌ని నిలబెట్టవచ్చు తెలుగుదేశం వారు.

మైనారిటీలకు ఇచ్చే నిర్దిష్టతిలో మాజీ మంత్రి శ్రీ నిరంజనలేని కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా ప్రకటిస్తే తెలుగుదేశం తరపున శ్రీ సి.ఎ. రసూల్, మున్సిపల్ చైర్మన్, లేదా చేయుల సుబ్బాహ్ (వ్యాపారవేత్త కు) ఇవ్వాలని శ్రీ మహమ్మద్ షాకీర్(ఆబ్కారీశాఖ మంత్రి) ప్రయత్నిస్తున్నారు.

జిల్లాలో కాంగ్రెస్(ఐ) అభ్యర్థులుగా అధికార్యనివర్గం ఎవరికి ఎన్నికల బరిలోకి కాంగ్రెస్(ఐ) పార్టీవారు ప్రచారం చేస్తారు, హిందూపురం పార్లమెంటరీకు కాంగ్రెస్(ఐ)కు అనుకూలంగా ఉన్నది.

గోదలమీద రాతలు అప్పుడే మొదలయినవి. అభ్యర్థిపేరు తప్ప మిగిలిన కార్యక్రమాలు అన్నీ పూర్తిచేసినారు. శ్రీమతి ఇందిరాగాంధి హత్యవల్ల సహానుభూతి పైనాటి వెనుకబడిన తరగతులలో బాగా మార్పు వచ్చింది.

తెలుగుదేశపార్టీ కేవలం ఒకకులం పార్టీగా చెలామణి అవుతున్నది. కావున ఎంతోమంది తెలుగుదేశపు అభ్యర్థులకు రెడ్డి కులము ఓట్లు ఎక్కువ పడినట్లయితే (కం)

అనంతపురం తె. దే. లో చీలిక

కదిరి, నవంబరు 21:
పుట్టపర్తి నియోజకవర్గం కదిరి పట్టణంలో జరిగిన తెలుగుదేశం కార్యకర్తలతో అనంతపురం జిల్లా తెలుగుదేశం కార్యకర్తలలో అసంతృప్తి అగ్రికటైంది జిల్లాలో మంత్రి పదవులను ఆశించిన వారికి ముఖ్యమంత్రి మోండి చేయి చూపారని బాహాటంగానే చెబుతున్నారు. నల్లమడ కానన నష్టులు శ్రీ కె. రామచంద్రారెడ్డి మంత్రి పదవికి ఆశించారు. సంక్షోభం సమయంలో ఈయన శ్రీ ఎన్. టి. ఆర్. వెనుక ఉండి తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ (ఐ) ఎం. ఎల్. ఎ. శ్రీ పాలకొండ రాయుడును తె. దే. లోకి చేర్చారు. ఈయనకు కాక, పినగొండ కానన నష్టుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డికి మంత్రి పదవి లభించడం కష్టం గానే ఉంది.

గుత్తి కానననష్టుడు శ్రీ పత్తి రాజగోపాల్ మంత్రి పదవికి ప్రయత్నించి విఫలమయినారు. అయన వైశ్య కులానికి చెందినవారు మంత్రి పదవులు ఆశించినవారికి లేనికారణం గా పార్టీలో చీలిక తప్పదని, పార్లమెంటరీ ఎన్నికలలో తె. దే. అభ్యర్థులకు వ్యతిరేకంగా పార్టీ కార్యకర్తలు ప్రచారం సాగించగలరని అంటున్నారు.

మంత్రి శ్రీ మహమ్మద్ షాకీరుకు, కొందరు కానననష్టులకు పడినట్లు తెలుస్తున్నది. శ్రీ షాకీరు జిల్లాలో వ్యవహరించినప్పుడు అటు నియోజకవర్గపు కానననష్టులు లేకపోవడం ఇందుకు కారణం. కలిసికట్టుగా తెలుగుదేశం కార్యకర్తలు పనిచేయకపోతే పార్టీ నాయకుడుపాలు జిల్లాలో బాగా దెబ్బతినే సూచనలు ఉన్నాయి. (కం)

ఇంకా సీట్ల సర్దుబాటు జరగలేదు: ఎన్‌టీఆర్

న్యూఢిల్లీ, నవంబర్ 21:
లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) పై పక్ష్యాల పోటాలోనికి సీట్ల సర్దుబాటుకు ప్రతిపక్షాలమధ్య ఒక అవగాహన ఉంటుంది అశిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అన్నారు.

హైదరాబాదుకు బయలుదేరే ముందు కరేబిడులతో మాట్లాడుతూ, "వచ్చేలకు ప్రతిపక్షాలను ఒకటోటికి తెచ్చాము. ఎవరో ఒక అభ్యర్థానికు వారిని రావిచ్చండి" అని శ్రీ రామారావు అన్నారు.

శ్రీ ఎన్.టి.ఆర్. పూర్వపక్షపై కన్న నేడు యిక్కడ ప్రతిపక్షాలమధ్య చర్చలు జరిగాయి.

తాను మొదటి నుండి ప్రతిపక్షాల మధ్య ఐక్యతకే కృషిచేస్తున్నానని, ఈ లక్ష్యము [illegible] కా సాధించబడుతూవున్నదని శ్రీ రామారావు చెప్పారు.

